7th ANNIVERSARY CELEBRATIONS

# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 సంచిక : 289 అమలాపురం ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ శుక్రవారం 7 జూన్ 2024 పేజీల : 12 వెల : 2/-





### ఈ నెల 12న

# ప్రమాణం

## ఇక రాజకీయపాలనే

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీ కొత్త ముఖ్యమంత్రిగా టీడీపీ అధినేత చంద్రబాబు ఈ నెల 12న ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆ విషయాన్ని ఆయనే స్వయంగా ప్రకటించారు. ఆ ప్రమాణ స్వీకారానికి ప్రధాని మోడీతో పాటు అతిరధ మహారధులైన దేశ నాయకులు అంతా హాజరు అవుతారు అని తెలుస్తోంది. ఇదిలా ఉంటే చంద్రబాబు అధికారంలోకి ఎపుడు వచ్చినా చుట్టూ అధికారులు ఉంటారని పాలన అంతా వారి చుట్టూనే ఉంచి నడిపిస్తారు అని ఒక విమర్శ ఉంది. ఏకంగా పార్టీ నేతలు కూడా పలుమార్లు ఇదే విషయం ఆయనకు చెప్పారు కూడా. ఇప్పటికి ముమ్మారు సీఎం అయిన చంద్రబాబు ఎపుడూ కూడా పాలనలో అదే స్టైల్ మెయిన్ టెయిన్ చేశారు అని చెబుతారు. కానీ చంద్రబాబు తాను మారిపోయాను అని అంటున్నారు. అదెలా అంటే రాజకీయ పాలననే ఈసారి అంతా చూస్తారు అని అంటున్నారు. అధికారులతో కాదు పార్టీ ప్రజా ప్రతినిధులతోనే తాను కలసి ముందుకు సాగుతాను అని ఆయన అన్నారు. టీడీపీకి చెందిన 16 మంది లోక్ సభ ఎంపీలు గెలిచిన సందర్భంగా తాజాగా ఆయన నిర్వహించిన టీడీపీ కీలక సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. ఇక మీదట బ్యూరోక్రసీ పాలనకు చెల్లు చీటీ అని ఆయన అనేశారు. అదే సమయంలో తాను పార్టీకి నాయకులకు ప్రజా ప్రతినిధులకూ పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంటాను అని అన్నారు. తనను ఎపుడైనా పార్టీ వారు వచ్చి కలవవచ్చు అని ఆయన చెప్పేశారు. తాను ఎంత బిజీగా ఉన్నప్పటికీ పార్టీ వారితో మాట్లాడుతాను అని అన్నారు. తన కోసం పార్టీ నాయకులు క్యాడర్ ప్రాణాలకు తెగించి పోరాడారని ఈ సందర్భంగా బాబు అన్నారు. మెడ మీద కత్తి పెట్టి ప్రత్యర్థులు మిగతా 2లో

### మోదీకి ప్రజాదరణ తగ్గిందా..

## లెక్కలు ఏం తేల్చాయి..?



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** దేశవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అనూహ్యామైన ఫలితాలు వచ్చాయి. ఏప్రిల్ మే నెలల్లో ఈ ఎన్నికలు జరిగాయి. లోక్‌సభ ఎన్నికలతో పాటు నాలుగు రాష్ట్రాల్లో మిగతా 2లో

### ఉండి'లో రికార్డులో


## కొల్లగొట్టాడు !




**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** ఇక్కడ ఒక్క 2004లో కాంగ్రెస్ నుండి పత్తిపాటి సర్రాజు మాత్రమే విజయం సాధించాడు. 1983 నుండి ఉండి శాసనసభ స్థానం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి మిగతా 2లో

### కూటమికి తిరుపతి సీటు

## ఎలా చేజారింది?



**తిరుపతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఒక లోక్ సభా నియోజకవర్గం పరిధిలోని అసెంబ్లీ స్థానాలు అన్నింటిలోనూ పార్టీ ఓడిపోయి.. అందుకు భిన్నంగా ఎంపీ స్థానాన్ని సొంతం చేసుకోవటం అంతసామాన్యమైన విషయం కాదు. ఈ విషయంలో వైసీపీ ఒక ఆశ్చర్యకర ఫలితాల్ని నమోదు చేసిందని చెప్పాలి. తిరుపతి ఎంపీ ఎన్నిక విషయంలో మిగతా 2లో

### మాల్దీవుల బ్యాన్ పై

## ఇజ్రాయెల్ స్పందన


లక్షద్వీప్ వెళ్లాలని టూరిస్టులకు సూచన..!



**ఇజ్రాయెల్ :** పాలస్తీనా విషయంలో దారుణంగా వ్యవహరిస్తున్న ఇజ్రాయెల్ పై ఇస్లామిక్ దేశమైన మాల్దీవులు తాజాగా నిషేధం విధించింది. ఇజ్రాయెల్ పర్యాటకుల్ని తమ దేశంలో అనుమతించబోమని తేల్చిచెప్పేసింది. దీంతో మిగతా 2లో

### పవన్,లోకేశ్‌లకు

## మంత్రి పదవులు?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆయన పాదయాత్ర విషయంలో అప్పటి ప్రభుత్వం అనుసరించిన విధానాల కారణంగా హైలెట్ కాలేదని చెప్పొచ్చు ఎన్నికల్లో చారిత్రక గెలుపును సొంతం చేసుకున్న తెలుగుదేశం కూటమి ప్రభుత్వంలో ఊహించని నిర్ణయాలకు వేదికగా ఉంటుందని చెబుతున్నారు. ఎన్నికల్లో కూటమి విజయంలో కీలక భూమిక పోషించిన జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఒకరు. ఇక.. తెలుగుదేశం పార్టీలో ఊపు తెచ్చేందుకుసుదీర్ఘ పాదయాత్ర చేపట్టిన లోకేశ్ తనకు అప్పగించిన బాధ్యతను నూటికి నూరు శాతం న్యాయం చేశారని చెప్పాలి. ఆయన చేసిన పాదయాత్ర ప్రజల్లో పెద్ద ఆదరణ లభించలేదన్న విమర్శలు వినిపించాయి. అయితే.. ఆయన పాదయాత్ర విషయంలో అప్పటి ప్రభుత్వం అనుసరించిన మిగతా 2లో

### ఎందుకు ఓడాం...

## వైసీపీలో అంతర్మధనం !



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** వైసీపీ రాజకీయ చరిత్రలో ఏ పార్టీ ఓడనంతగా ఘోరాతి ఘోరంగా ఓడింది. జగన్ అధికారంలోకి రావడం ఒక హిస్టరీ అయితే ఆయన ఓటమి కూడా అలాంటి హిస్టరీనే క్రియేట్ చేసింది. 151 సీట్లతో అధికారంలోకి వచ్చిన జగన్ కి జనాలు గిర్రున అయిదేళ్ళు తిరిగేసరికల్లా మధ్యలో అయిదు తీసేసి 11 మాత్రమే ఇచ్చారు అని సోషల్ మీడియాలో ట్రోల్స్ ఒక్క లెక్కన సాగుతున్నాయి. ఇదిలా ఉంటే జూన్ 4న ఓడిన తరువాత సాయంత్రం మీడియా ముందుకు వచ్చి జగన్ కళ్ళనీళ్ళ పర్యంతం అయ్యారు. ఆ తరువాత మధ్యలో ఒక్క రోజు మిగతా 2లో

## బాబు ప్రమాణానికి రేవంత్ రెడ్డి రెడీ !



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** టీడీపీలోనే రేవంత్ రెడ్డి ఎదిగారు. చంద్రబాబు ఆయనను ఎంతో ఆదరించారు. అతి తక్కువ కాలంలో రేవంత్ రెడ్డిని చాలా కీలకమైన స్థానానికి బాబు చేర్చారు. బాబుకు ప్రతిభావంతులు అంటే ఇష్టం. అలాంటి వారిని ఆయన ప్రోత్సహిస్తారు. అలా రేవంత్ రెడ్డి ని బాబు టీడీపీలో టాప్ లీడర్ గా మార్చారు. అనేక ఇతర కారణాల వల్ల రేవంత్ రెడ్డి కాంగ్రెస్ లో చేరినా బాబు అంటే అదే ప్రేమాభిమానాలు ఆయనకు ఉన్నాయి. రేవంత్ రెడ్డి తన మనసులో బాబును గురువుగానే భావిస్తారు. ఇక రేవంత్ రెడ్డి కాంగ్రెస్ లో కూడా అనతికాలంలో ఎదిగి ముఖ్యమంత్రి అయ్యారు. డిసెంబర్ లో సీఎం అయిన రేవంత్ రెడ్డి ఏపీకి ఇటీవలే వచ్చారు. ఆయన అనధికార పర్యటనగా తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చి వెళ్లారు. అయితే రేవంత్ రెడ్డి అధికారిక పర్యటన ఏపీలో షురూ అయింది. ఈ నెల 12న టీడీపీ అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రిగా నాలుగోసారి బాధ్యతలు స్వీకరిస్తున్న నేపథ్యంలో రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా హాజరవుతున్నారు. ఏపీలో టీడీపీ కూటమి విజయం సాధించడంతో మిగతా 2లో

### ఎంపీ కంగనా రనౌత్ చెంప పగలగొట్టిన

## సిఐఎస్ఎఫ్ మహిళా కానిస్టేబుల్

**చండీగఢ్ :** బాలీవుడ్ క్వీన్, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్‌కు చండీగఢ్ విమానాశ్రయంలో చేదు అనుభవం ఎదురైంది. చండీగఢ్ విమానాశ్రయంలో ఆమె ఊహించని ఘటన జరిగింది. సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ కి చెందిన మహిళా సిబ్బంది కుల్విందర్ కౌర్ మండి ఎంపీ కంగనారనౌత్ చెంప పగలగొట్టారు. కంగనా చెంప పగలగొట్టిన సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ శుక్రవారం జరగనున్న ఎంపీల సమావేశంలో పాల్గొనడానికి ఆమె ఢిల్లీ వెళుతుండగా చండీగఢ్ ఎయిర్పోర్టులో విధుల్లో ఉన్న సిఐఎస్ఎఫ్ మహిళా కానిస్టేబుల్ తనని చెంప దెబ్బ కొట్టారని కంగనా రనౌత్ ఆరోపించడం మిగతా 2లో



## షర్మిల పదవికి ఎసరు ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** ఏపీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గా షర్మిల వచ్చి ఏమి సాదించారు అంటే అన్న జగన్ ని మాజీ సీఎం గా చేయడానికి అన్న సింగిల్ ఆన్సర్ వినిపిస్తుంది. సొంత అన్నకు ఆమె వ్యతిరేకంగా తీవ్ర స్థాయిలో ప్రచారం చేశారు. చాలా విషయాల్లో ఏ మాత్రం తడబాటు లేకుండా ఆమె జగన్ ని టార్గెట్ చేశారు. శత్రువులు సైతం చేయని విధంగా చేశారు అన్న కామెంట్స్ వినిపించాయి. సాధారణంగా ఇద్దరు అన్నదమ్ములు ఉంటే వారసత్వాల విషయంలో భారీగానే వివాదాలు వస్తాయి. అలా రాజకీయాల్లో ఉంటే వేరు పార్టీలలో కచ్చితంగా ఉంటారు. అయితే వారు కూడా ఒక దశను దాటి విమర్శలకు వెళ్ళలేదు అని విజయవాడ కేశినేని బ్రదర్స్ ఉదంతం రుజువు చేసింది. అదే ఆడపడుచు ఉంటే కచ్చితంగా అన్న మేలు కోరుకుంటుంది అంటారు. కానీ వైఎస్సార్ ఫ్యామిలీలో చిత్రంగా సొంత చెల్లెలే అన్న మీద విమర్శల దాడి చేశారు. ఏపీలో పాలిటిక్స్ మంచి పీక్స్ లో ఉన్నపుడు ఆమె మూడు నెలల పాటు వైసీపీ అధినేత జగన్ మీద చేసిన విమర్శలు భారీ ప్రభావమే చూపాయి. దాంతో కాంగ్రెస్‌కి మిగతా 2లో

# ఎడిటర్ వాయిస్

## ఎఎన్‌సికి ఎదురుదెబ్బ

మూడు దశాబ్దాల పాటు దక్షిణాఫ్రికాలో తిరుగులేని రాజకీయ శక్తిగా ఉన్న ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ (ఎఎన్‌సి)కి మొదటిసారి ఎదురు దెబ్బ తగిలింది. గతవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 112 ఏళ్ల చరిత్ర కలిగిన ఎఎన్‌సి ఓటింగ్ బలం 57 శాతం నుండి ఒక్కసారిగా 40 శాతానికి పడిపోయింది. శ్వేతజాతి దురహంకార పాలన నుంచి దక్షిణాఫ్రికాను 1994లో విముక్తి చేయడంలో వీరోచిత పాత్ర పోషించిన నెల్సన్ మండేలా నేతృత్వంలోని పార్టీ కమ్యూనిస్టులు, కార్మిక సంఘాలతో కలసి దేశాన్ని ప్రజాతంత్ర విప్లవ మార్గంలో పరివర్తన సాగిస్తామని ప్రతిన బూనింది. నెల్సన్ మండేలా, ఎంబెకి నాయకత్వంలో ఎఎన్‌సి కొన్ని విజయాలు సాధించింది. ఆ తరువాత వచ్చిన జాకబ్ జుమా అవినీతి ఆరోపణలతో 2018లో అధ్యక్ష పదవి నుంచి తప్పుకోవడం, ఆ తరువాత వచ్చిన రమాఫోసా ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దడంలో వైఫల్యం ఆపార్టీ ప్రస్తుత స్థితికి ఒక కారణమైతే, ఎఎన్‌సిని ఎలాగైనా అధికారం నుంచి తొలగించాలని సామ్రాజ్యవాద శక్తులు మరీ ముఖ్యంగా అమెరికా సాగిస్తున్న కుట్రలు, కుతంత్రాలు మరో కారణం. దేశంలో పెరుగుతున్న ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, పేదరికం, హింసాత్మక నేరాలపై ప్రజల్లో నెలకొన్న అసంతృప్తి ని గ్రహించి సకాలంలో దిద్దుబాటు చర్యలు చేపట్టడంలో ఎఎన్‌సి నాయకత్వం సమర్థవంతంగా వ్యవహరించ లేకపోయింది. ఎఎన్‌సిలో భాగ స్వాములుగా ఉన్న కమ్యూనిస్టులు, కాంగ్రెస్ ఆఫ్ సౌతాఫ్రికా ట్రేడ్ యూనియన్స్ (కొసాటు) చేసిన హెచ్చరికలను ఎఎన్‌సి నాయకత్వం పరిగణనలోకి తీసుకున్నా ఈ పరిస్థితి వచ్చేది కాదు. 400 స్థానాలున్న పార్లమెంటులో కనీస మెజార్టీకి 201 స్థానాలు అవసరం కాగా, ఎఎన్‌సికి పోలైన ఓట్ల దామాషా ప్రకారం 159 స్థానాలే వచ్చాయి. దీంతో సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటు అనివార్యమైంది. ఇప్పుడు సంకీర్ణ భాగస్వాముల కోసం చర్చలు సంప్రదింపులు జరుపుతోంది. రమాఫోసాను అధ్యక్ష పదవి రేసు నుంచి తప్పిస్తే సంకీర్ణంలో చేరతామని ఎంకె వంటి పార్టీలు షరతు పెడుతున్నాయి. ఇటువంటి షరతులను అంగీకరించేది లేదని ఎఎన్‌సి నాయకత్వం స్పష్టం చేయడంతో చర్చల ప్రక్రియ ఒక అడుగు ముందుకు రెండడుగులు వెనక్కి అన్న చందంగా సాగుతోంది. 21.81 శాతం ఓట్లతో రెండో అతిపెద్ద పార్టీగా నిలిచిన డెమొక్రాటిక్ అలయెన్స్ (డిఎ)తో పొత్తును కమ్యూనిస్టులు, కొసాటు వ్యతిరేకిస్తున్నాయి. అమెరికా సామ్రాజ్యవాదుల ప్రోత్సాహం, శ్వేత జాతి నిధులతో నడిచే జాన్ స్టీన్ హుస్సేన్ నాయక త్వంలోని మితవాద డెమొక్రటిక్ అలయన్స్ (డిఎ)ని చేర్చుకోవడం కన్నా భావసారూప్యత కలిగిన జాకబ్ జుమా, జులియన్ మలేమాల నేతృ త్వంలోని పార్టీలను కలుపుకోవడం మంచిదని కొందరు సూచిస్తున్నారు. అవినీతి ఆరోపణలతో 2018లో అధ్యక్ష పదవి నుంచి తొలగించబడిన జుమా నేతృత్వంలోని ఎంకెపి 14.58 శాతం ఓట్లతో మూడో పెద్ద పార్టీగా నిలవగా, ఎఎన్‌సి యూత్ లీగ్‌కు ఒకప్పుడు నాయకత్వం వహించిన జులియస్ మలేమా నేతృత్వంలోని ఎకనమిక్ ఫ్రీడమ్ ఫైటర్స్ (ఇఎఫ్ఎఫ్) పార్టీ 9.52 శాతం ఓట్లతో నాలుగవ స్థానంలో నిలిచింది. ఆర్థిక స్థిరత్వం, ఉపాధి, మౌలిక సదుపాయాల ఆధునీకరణ తదితర హామీలతో అధికారంలోకి వచ్చిన రమాఫోసా ఆరేళ్లలో అనేక ఎత్తుపల్లాలు చూశారు. డి-డాలరైజేషన్‌ను వ్యతిరేకించడం, గాజాలో ఇజ్రాయిల్ యుద్ధ నేరాలను వ్యతిరేకిస్తూ అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసిజె)లో పోరాడటం, రష్యా, చైనాలతో మైత్రిని పెంపొందించు కుంటూ శ్వేతజాతి దురహంకారానికి వ్యతిరేకంగా ఎఎన్‌సి తీసుకున్న దృఢమైన వైఖరి అంతర్జాతీయంగా ఆ దేశ ప్రతిష్టను పెంచింది.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

## లెక్కలు ఏం తేల్చాయి..?

అసెంబ్లీ ఎన్నికలు కూడా ఇదే సమయానికి జరిగిన విషయం తెలిసిందే. ఇక ఫలితాలు జూన్ 4వ తేదీన వచ్చాయి. కేంద్రంలో ఎన్డీయే కూటమికి ప్రజలు పట్టం కట్టారు. అయితే కూటమిగా ఎన్డీయే కూడా ఇండి కూటమి నుంచి గట్టి పోటీనే ఎదుర్కొంది. ఇక నరేంద్ర మోదీ ముచ్చటగా మూడవ సారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో నరేంద్ర మోదీ బరిలో దిగిన లోక్‌సభ స్థానం వారణాసిలో ఆయన ఎలాంటి పోటీని ఎదుర్కొన్నారు.. అసెంబ్లీ వారీగా ఆయన పొందిన ఓట్లు ఎన్ని అనేది ఒకసారి విశ్లేషణ చేద్దాం. ఎర్లీ ట్రెండ్స్‌లో మోదీ వెనుకంజ నరేంద్ర మోదీ 2014, 2019లో వారణాసి లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసి మంచి మెజార్టీతో విజయం సాధించారు. కానీ 2024లో మాత్రం ఆయన గెలుపునకు చెమటోడ్చాల్సి వచ్చింది. వారణాసి లోక్‌సభ పరిధిలో రోహనియా,వారణాసి నార్త్, వారణాసి సౌత్, వారణాసి కంటోన్మెంట్, సేవాపురి అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఇక జూన్ 4వ తేదీన కౌంటింగ్ ప్రారంభం కాగా తొలి ట్రెండ్స్‌లో మోదీ వెనుకబడి ఉన్నారు.ఆ తర్వాత క్రమంగా పుంజుకున్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మోదీ కాంగ్రెస్ అభ్యర్థి అజయ్ రాయ్ నుంచి గట్టి పోటీ ఎదుర్కొన్నారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి హైకోర్టులో ఊరట 2014 నుంచి 2024 వరకు... 2024 లోక్‌సభ ఎన్నికల్లో వారణాసి నియోజకవర్గం నుంచి మోదీకి 6,12,970 ఓట్లు రాగా కాంగ్రెస్ అభ్యర్థి అజయ్ రాయ్‌కు 4,60,457 ఓట్లు పోలయ్యాయి. దీంతో నరేంద్ర మోదీ 1,52,513 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఇక ఇదే 2019 ఎన్నికల్లో వారణాసి నుంచే పోటీ చేసిన నరేంద్ర మోదీ 4,79,505 మెజార్టీతో తన సమీప ప్రత్యర్థి సమాజ్‌వాదీ పార్టీ అభ్యర్థి షాలినీ యాదవ్‌పై నెగ్గారు. 2014లో మోదీ 3,71,784 ఓట్ల మెజార్టీతో తన సమీప ప్రత్యర్థి ఆమ్‌ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ పై 3,71,784 ఓట్ల భారీమెజార్టీతో గెలుపొందారు. అయితే 2014 నుంచి 2024 వరకు సరిగ్గా గమనిస్తే మోదీ మెజార్టీ క్రమంగా తగ్గుతూ వస్తోంది.ఓవరాల్‌గా చూసుకుంటే ఉత్తర్ ప్రదేశ్‌నుంచి ఎక్కువ సీట్లు వస్తాయని ఆశించిన బీజేపీకి భంగపాటు తప్పలేదు.అందులో ప్రధాని అభ్యర్థిగా మోదీ వారణాసి నుంచి పోటీ చేసినప్పటికీ చాలా అసెంబ్లీ సెగ్మెంట్లలో తక్కువగా ఓట్లు పోలయ్యాయి. ట్రాఫిక్ ఆపొద్దు: ఢిల్లీ బయల్దేరిన చంద్రబాబు ఏ అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఎన్ని ఓట్లు.. రోహనియా అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి మోదీకి లక్ష నుంచి 1,50,000 ఓట్లు నమోదు కాగా, సేవాపురి సెగ్మెంట్‌లో లక్ష ఓట్లు మాత్రమే పోలైనట్లు తెలుస్తోంది. ఇక వారణాసి కంటోన్మెంట్‌లో లక్ష నుంచి 1,50,000 ఓట్ల మధ్య మోదీకి ఓట్లు రాగా...వారణాసి నార్త్ నియోజకవర్గంలో లక్ష నుంచి లక్షా 25 వేల ఓట్లు పోలైనట్లు తెలుస్తోంది. ఇక వారణాసి సౌత్ నియోజకవర్గంలో అయితే లక్షకు తక్కువగానే ఓట్లు పోలైనట్లు డేటా చెబుతోంది. దీంతో ఓవరాల్‌గా 1,52,513 ఓట్లతో మోదీ విజయం సాధించారు. మోదీకి క్రమంగా ప్రజాదరణ తగ్గుతోందని విశ్లేషకులు భావిస్తున్నారు. అదే సమయంలో ఇండి కూటమి కూడా దేశవ్యాప్తంగా పుంజుకుంటోందని చెబుతున్నారు.

## కొల్లగొట్టాడు

కంచుకోట. ఇక్కడ ఒక్క 2004లో కాంగ్రెస్ నుండి పత్తిపాటి సర్రాజు మాత్రమే విజయం సాధించాడు. 1983. 1985, 1989, 1994, 1999 ఎన్నికల్లో వరసగా కలిదిండి రామచంద్ర రాజు వరసగా విజయం సాధించారు. 2009, 2014 ఎన్నికల్లో శివరామ రాజు, 2019 ఎన్నికల్లో మంతెన రామరాజు టీడీపీ తరపున విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో చివరి నిమిషంలో చంద్రబాబు నాయుడు రఘురామ కృష్ణంరాజును బరిలోకి దింపారు. అతి తక్కువ సమయం ఉన్నా గతంలో ఎన్నడూ లేనంతగా 56777 ఓట్ల రికార్డ్ మెజారిటీతో వైసీపీ అభ్యర్థి పెన్మత్స వెంకట లక్ష్మీ నరసింహరాజుపై గెలుపొందడం విశేషం. ఇక్కడ రెబెల్ గా మాజీ ఎమ్మెల్యే శివరామరాజు ఉన్న 13260 ఓట్లు సాధించినా రఘురామకు రికార్డ్ మెజారిటీ దక్కడం విశేషం.

## ఎలా చేజారింది?

ఇదే మేజిక్ చోటు చేసుకుంది. ఎంపీ స్థానం పరిధిలోని అసెంబ్లీ స్థానాలు అన్నింటిని సొంతం చేసుకోవటమే కాదు.. చారిత్రక విజయాన్ని సొంతం చేసుకున్న తెలుగుదేశం పార్టీ కూటమికి తిరుపతి ఎంపీ స్థానం చేజారటం నిరాశకు గురి చేసింది. ఇంతకు తిరుపతి ఎంపీ స్థానాన్ని వైసీపీ ఎలా సొంతం చేసుకుంది. అసలేం జరిగిందన్న విషయంలోకి వెళితే.. కూటమి చేసిన తప్పుల్ని తనకు అనుకూలంగా మార్చుకోవటంలో వైసీపీ విజయం సాధించింది. అదే తిరుపతిసీటును సొంతం చేసుకునేలా చేసింది. తిరుపతి లోక్ సభా స్థానం పరిధిలో తిరుపతి, చంద్రగిరి. శ్రీకాళహస్తి, సత్యవేడు, వెంకటగిరి, గూడూరు, సూళ్లూరుపేట అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఈ ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ కూటమి విజయం సాధించింది. మంచి మెజార్టీలను సొంతం చేసుకున్నారు. ఈ లెక్కన చూసినప్పుడు ఎంపీ స్థానానికి బరిలో ఉన్న కూటమి అభ్యర్థి ఆడుతూ పాడుతూ విజయం సాధించాలి. అందుకు భిన్నంగా తిరుపతి ఎంపీగా వైసీపీ అభ్యర్థి మద్దిల గురుమూర్తి గెలవటం ఆసక్తికరంగా మారింది. ఈ విజయానికి కారణం భారీగా జరిగిన క్రాస్ ఓటింగ్ గా చెబుతున్నారు. గెలుపు వైసీపీ సొంతమైనా.. వచ్చిన మెజార్టీ చూస్తే విషయం అర్థమవుతుంది. బీజేపీ కూటమి అభ్యర్థిగా బరిలో ఉన్న వరప్రసాద్ మీద వైసీపీ అభ్యర్థి మద్దిల గురుమూర్తి 14,569 ఓట్లతో విజయం సాధించారు. తిరుపతి ఎంపీ స్థానాన్ని టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థిగా వరప్రసాద్ ను బరిలోకి దించారు. ఆసక్తికరమైన అంశం ఏమంటే.. ఇదే వరప్రసాద్ 2014లో వైసీపీ అభ్యర్థిగా తిరుపతి ఎంపీ స్థానానికి పోటీ చేసి గెలిచారు. ఆ తర్వాత 2019లో గూడూరు నుంచి వైసీపీ ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచారు. అయితే.. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో ఆయనకు టికెట్ ఇచ్చేందుకు జగన్ నో చెప్పటంతో ఆయన వెంటనే పార్టీ మారారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ ను కలిసిన ఆయన.. ఆ తర్వాత బీజేపీలోకి చేరటం అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. ఆయనకే తిరుపతి బీజేపీ ఎంపీగా అవకాశం ఇవ్వటంతో బరిలోకి దిగారు. తిరుపతి ఎంపీ స్థానానికి కూటమి అభ్యర్థిగా ఆలస్యంగా సీన్లోకి రావటం ఒక ఎత్తు అయితే.. గెలుపు ధీమాతో ప్రదర్శించిన ఓవర్ కాన్ఫిడెన్స్ తో పాటు.. మోడీ మీద ఉన్న వ్యతిరేకత కూడా వరప్రసాద్ ఓటమికి కారణంగా చెప్పాలి. ఒకవేళ.. ఇదే వరప్రసాద్ తెలుగుదేశం పార్టీ తరఫున కానీ జనసేన తరఫు కానీ బరిలోకి దిగి ఉంటే.. ఫలితం వేరేగా ఉండేదంటున్నారు. తిరుపతి ఎంపీగా గెలిచిన వైసీపీ అభ్యర్థి మద్దిల గురుమూర్తి సైతం అనూహ్యంగా రాజకీయాల్లోకి రావటం తెలిసిందే. 2019 ఎన్నికల్లో తిరుపతి ఎంపీగా గెలిచిన బల్లి దుర్గాప్రసాద్ అనారోగ్యం కారణంగా మరణించటంతో ఉప ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికల్లో గురుమూర్తిని తెర మీదకు తీసుకొచ్చిన వైసీపీ.. ఆ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి పనబాక లక్ష్మిపై ఘన విజయాన్ని సాధించారు. తాజాగా మరోసారి ఎన్నికల్లో గెలవటం ద్వారా.. రెండోసారి ఎంపీగా లోక్ సభలోకి అడుగుపెట్టనున్నారు. తన పరిధిలోని అన్ని అసెంబ్లీ స్థానాల్లో తమ పార్టీ అభ్యర్థులు ఓడినప్పటికి.. తాను మాత్రం ఎంపీగా విజయం సాధించటంతో ఈ గెలుపు ఇస్పెషల్ అన్న మాట ఆయన సన్నిహితుల నోటి నుంచి వినిపిస్తోంది.

## ఇజ్రాయెల్ స్పందన

ఇజ్రాయెల్ ఇరుకున పడింది. మాల్దీవుల వైఖరిపై స్పందించిన ఇజ్రాయెల్ వారిని భారత్ లోని లక్షద్వీప్ కు వెళ్లాలని సూచించింది. దీంతో అంతర్జాతీయంగా ఈ వ్యవహారం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇజ్రాయెల్ పాస్ పోర్టులపై నిషేధం విధించాలని మాల్దీవుల అధ్యక్షుడు మొయిజు తాజాగా నిర్ణయం తీసుకున్నారు. అయితే ఇది ఎప్పటి నుంచి అమలవుతుందో మాత్రం చెప్పలేదు. దీంతో ఇంతకాలం మాల్దీవుల పర్యటనకు వెళ్తున్న ఇజ్రాయెల్ పర్యాటకుల్లో గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో వారు తమ ఎంబసీని సంప్రదించడం మొదలుపెట్టారు. దీంతో ఇజ్రాయెల్ ప్రభుత్వం వారికి ప్రత్యామ్నాయంగా భారత్ లోని లక్షద్వీప్ ను సూచించింది. “మాల్దీవులు ఇకపై ఇజ్రాయెల్ పౌరుల్ని స్వాగతించడం లేదు కాబట్టి, ఇక్కడ కొన్ని అందమైన, అద్భుతమైన భారతీయ బీచ్‌లు ఉన్నాయి, ఇక్కడ ఇజ్రాయెల్ పర్యాటకులను హృదయపూర్వకంగా స్వాగతిస్తారు, అత్యంత ఆతిథ్యంతో వ్యవహరిస్తారు. మా దౌత్యవేత్తలు సందర్శించిన ప్రదేశాల ఆధారంగా ఈ సిఫార్సులను పరిశీలించాలని ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం తమ పౌరులకు సూచించింది. ఇప్పటికే భారత్ తో విభేదాల కారణంగా పర్యాటకంగా తీవ్రంగా నష్టపోతున్న మాల్దీవులు.. ఇజ్రాయెల్ పై నిషేధంతో మరిన్ని సమస్యలు కొని తెచ్చుకున్నట్లు కనిపిస్తోంది. ఎందుకంటే పర్యాటకంపై ఎక్కువగా ఆధారపడిన మాల్దీవులు తాజా చర్యలతో భారీగా ఆదాయం కోల్పోతోంది. అయితే చైనా సాయంతో కోలుకోవాలని ఆ దేశం భావిస్తున్నట్లు తెలుస్తోంది.

## ఈ నెల 12న ప్రమాణం

బెదిరించినా జై బాబు జై తెలుగుదేశం అని మాత్రమే అన్నారంటే వారి ప్రేమకు తాను ఎంతకైనా రుణగ్రస్తుడిని అని బాబు ఎమోషనల్ అయ్యారు. అయిదేళ్ళ వైసీపీ పాలనలో ఎన్ని ఒత్తిడులు పెట్టినా ఎవరూ తలొగ్గలేదని ఆయన అంటూ అదే తెలుగుదేశం పార్టీ గొప్పతనం అని అన్నారు. అందువల్ల తాను పూర్తిగా మారాను అని బాబు పదే పదే చెప్పారు. ఇక మీదట ప్రతీ అంశాన్ని తాను వింటాను తానే చూస్తాను అని ఆయన హామీ ఇచ్చారు. పార్టీకి ప్రజలు అద్భుతమైన విజయం కట్టబెట్టారు అని ఎమ్మెల్యేలు ఎంపీలు అంతా కలసి రాష్ట్ర అభివృద్ధి కోసం పని చేయాలని ఆయన కోరారు. ఢిల్లీలో ఎంపీలు కూడా రాష్ట్ర శ్రేయస్సునే దృష్టిలో ఉంచుకుని పనిచేయాలని ఆయన సూచించారు. ఈ విజయం పార్టీ శ్రేణులు నేతల కష్టం అని ఆయన అన్నారు. వారు చేసిన త్యాగాన్ని తాను ఎపుడూ గుర్తుంచుకుంటాను అని పార్టీ నాయకులు గెలిచిన ప్రజా ప్రతినిధులు కూడా అలాగే వ్యవహరించాలని చంద్రబాబు కోరారు.

**చంద్రబాబు కేబినెట్లో సీనియర్లకు నో చాన్స్?**

దీంతో, చంద్రబాబు క్యాబినెట్ లో ఎవరెవరికి మంత్రి పదవులు దక్కబోతున్నాయి అన్న విషయంపై రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

ఏపీలో టీడీపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి చరిత్రాత్మక విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్న సంగతి తెలిసిందే. టీడీపీ పోటీ చేసిన 144 స్థానాల్లో 135 స్థానాలను కైవసం చేసుకుని సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించింది. జనసేన 21 స్థానాలు, బీజేపీ 8 స్థానాలతో కలుపుకుంటే మొత్తం టీడీపీ కూటమి 164 స్థానాలతో రికార్డు స్థాయిలో విజయ దుందుభి మోగించింది. ఈ నేపథ్యంలోనే ఈ నెల 12న టీడీపీ అధినేత చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. దీంతో, చంద్రబాబు క్యాబినెట్ లో ఎవరెవరికి మంత్రి పదవులు దక్కబోతున్నాయి అన్న విషయంపై రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే టీడీపీలోని సీనియర్ నేతలు మొదలు జూనియర్ నేతల వరకు అందరూ మంత్రి పదవి రేసులో తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని చూస్తున్నారు. కేబినెట్ బెర్త్ కోసం ఇప్పటికే చంద్రబాబు, లోకేష్ లతో పలువురు నేతలు టచ్ లో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, ఆల్రెడీ మంత్రివర్గంలో ఎవరికి చోటు కల్పించాలి అన్న విషయంపై చంద్రబాబు క్లారిటీగా ఉన్నారని, రఫ్ గా ఓ లిస్ట్ కూడా ప్రిపేర్ అయిందని టాక్ వస్తుంది. సీనియర్లకు చెక్ పెట్టి కొత్తవారికి మంత్రివర్గంలో అవకాశం ఇవ్వాలని చంద్రబాబు భావిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీలోకి కొత్త రక్తాన్ని ఎక్కించాలని, లోకేష్ నేతృత్వంలో పనిచేసేలా మెజారిటీ సంఖ్యలో యువకులతో కూడిన మంత్రివర్గాన్ని చంద్రబాబు ఏర్పాటు చేయబోతున్నారని తెలుస్తోంది. విజన్ 2047 నినాదంతో ముందుకు పోతున్న చంద్రబాబు మరో రెండు దశాబ్దాల పాటు టిడిపిని గెలుపు బాటలో నడిపించే మంత్రివర్గ కూర్పు కోసం చూస్తున్నారని తెలుస్తోంది. ఈ ఊహాగానాలు నిజమైతే ఉత్తరాంధ్రలోనే మూడు ఉమ్మడి జిల్లాల్లో టీడీపీకి చెందిన సీనియర్ నేతలకు మంత్రివర్గంలో అవకాశం దక్కడం కష్టమని తెలుస్తుంది. ఉత్తరాంధ్ర నుంచి జనసేన కూడా నాలుగు స్థానాలను గెలుచుకున్న నేపథ్యంలో వారికి కూడా మంత్రివర్గంలో చోటు దక్కే అవకాశం ఉందని తెలుస్తుంది. బొబ్బిలి నుంచి గెలిచిన బేబీ నాయనకు క్యాబినెట్లో బెర్త్ దక్కే ఛాన్సులు ఎక్కువగా ఉన్నాయని తెలుస్తుంది. ఇక, శ్రీకాకుళం నుంచి గౌతు శిరీషకు, ఆముదాలవలస నుంచి కూన రవికుమార్ కు మంత్రివర్గంలో చోటు దక్కుతుందని టాక్ వస్తోంది. పాయకరావుపేట నుంచి వంగలపూడి అనిత, గాజువాక నుంచి పల్లా శ్రీనివాసరావు వంటి కొత్త ముఖాలకు చంద్రబాబు క్యాబినెట్ లో చోటు దక్కబోతుందని తెలుస్తోంది.

## మంత్రిపదవులు?

విధానాల కారణంగా హైలెట్ కాలేదని చెప్పొచ్చు. జగన్ పాదయాత్ర చేసిన సమయంలో అప్పటి చంద్రబాబు ప్రభుత్వం కానీ ఆంక్షల్ని విధించి ఉంటే.. అసలు పాదయాత్ర చేసే వారా? అంటూ లోకేశ్ పలుమార్లుప్రశ్నించటం మర్చిపోలేం. లోకేశ్ విషయానికి వస్తే.. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ ఏర్పాటులో ఆయన తన శాయశక్తులా ప్రయత్నం చేశారని చెప్పాలి. ఇలా కూటమి సర్కారులో కీలకమైన పవన్.. లోకేశ్ లు తాజా ప్రభుత్వంలో ఏ మంత్రిత్వ శాఖలు చేపడతారన్నది ఆసక్తికరంగా మారింది. అయితే.. రాజకీయవర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం పవన్.. లోకేశ్ ఇద్దరు మంత్రి పదవులు చేపట్టరని చెబుతున్నారు. ఇప్పటికే నిర్ణయించిన దాని ప్రకారం ఈ నెల 12న చంద్రబాబు ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి హోదాలో నరేంద్ర మోడీ కూడా హాజరవుతారని చెబుతున్నారు. తొలుత ఈ నెల తొమ్మిదిన ప్రమాణస్వీకారాన్ని చేయాలని చంద్రబాబు భావించినా.. తర్వాత తన నిర్ణయాన్ని మార్చుకోవటం తెలిసిందే. చంద్రబాబు ప్రభుత్వంలో మొత్తం 25 మంది మంత్రులు ఉండనున్నారు. ఇందులో టీడీపీ నుంచి చంద్రబాబుతో సహా ఇరవై మంది.. జనసేన నుంచి ముగ్గురు.. బీజేపీ నుంచి ఇద్దరికి అవకాశం ఇస్తారని చెబుతున్నారు. పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారన్న ప్రచారం జరిగినా అది నిజం కాకపోవచ్చంటున్నారు. ఇటీవల ఆయన మాట్లాడుతూ.. బాధ్యత కలిగిన ప్రధాన ప్రతిపక్షంగా తాను వ్యవహరించనున్నట్లు చెప్పటం తెలిసిందే. విపక్ష వైసీపీకి ప్రతిపక్ష హోదా రాని నేపథ్యంలో పవన్ ప్రధాన ప్రతిపక్ష పాత్రను పోషిస్తారా? అన్న చర్చ జరుగుతోంది. ఓవైపు ప్రభుత్వంలో ఉండి.. మరోవైపు ఇలా వ్యవహరించటం సరికాదన్న వాదన వినిపిస్తోంది. దీంతో.. ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన హామీల అమలు మీద ఫోకస్ చేసేలా పవన్ ప్రయత్నిస్తారని.. ఆ దిశగా ఆయన అడుగులు ఉంటాయని చెబుతున్నారు. మరోవైపు లోకేశ్ విషయానికి వస్తే.. తాను మంత్రిగా వ్యవహరించే కన్నా పార్టీ వ్యవహారాల మీద పని చేస్తే మరింత బాగుంటుందన్న ఆలోచనలో ఉన్నట్లు చెబుతున్నారు. చంద్రబాబు అధికారంలోకి రావటానికి కీలకంగా వ్యవహరించిన పవన్.. లోకేశ్ ఇద్దరు మంత్రులుగా బాధ్యతలు చేపట్టకపోతే.. అది సరికొత్త రాజకీయంగా మారుతుందనటంలో ఎలాంటి సందేహం లేదు.

## వైసీపీలో అంతర్మథనం !

గడిచింది. వైసీపీ నుంచి పెద్దగా ఏమీ అప్డేట్స్ లేవు. అయితే అధికారంలోకి వచ్చిన కూటమి నేతలు గ్రామాలలో వైసీపీని టార్గెట్ చేశారు. పార్టీ కోసం పనిచేసిన వారు అంతా ఇపుడు టార్గెట్ అయిపోయారు. వారి మీద దాడులు జరుగుతున్నాయి. దాంతో జగన్ నాయకత్వంలో తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ఓడిన తరువాత జగన్ నాయకత్వంలో తొలిసారిగా వైసీపీ సమావేశం అయింది. ఈ సమావేశం కంటే ముందే జగన్ మా వాళ్ళను టీడీపీ కూటమి నేతలు వేధిస్తున్నారు. దాడులు చేస్తున్నారు, రక్షించండి అంటూ గవర్నర్ ని ఉద్దేశిస్తూ ట్వీట్ చేశారు. తాము వైసీపీ క్యాడర్ కి అండగా ఉంటామని ఆయన చెప్పారు. ఆ తరువాత పార్టీ ఘోర ఓటమి మీద జరిగిన సమీక్షలో వైసీపీకి చెందిన కీలక నేతలు పాల్గొన్నారు. వైసీపీ తరఫున గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు, నలుగురు ఎంపీలతో పాటు ఓడిన నేతలు కూడా హాజరయ్యారు. అలాగే, మాజీ మంత్రులు కొడాలి నాని, పేర్ని నాని, వెల్లంపల్లి శ్రీనివాస్, దేవినేని అవినాష్ వంటి వారు కూడా ఈ సమావేశానికి హాజరై ఓటమికి గల కారణాలను ఈ సమావేశంలో చర్చించారు. ఇదిలా ఉంటే పార్టీకి ఎన్నడూ లేని విధంగా దారుణమైన ఓటమి కలగడానికి కారణాలు కూడా ఈ సమావేశంలో చర్చించారు. వైసీపీకి ఎన్నడూ లేని విధంగా ఓట్లు తగ్గడం మీద కూడా చర్చ సాగింది. వైసీపీకి నూటికి తొంబై శాతం ఓట్లు ఉన్న గ్రామాలు అన్నీ కూడా ఈసారి టీడీపీ కూటమి వైపు టర్న్ కావడం పట్ల కూడా సమీక్ష చేశారు. అంతే కాదు వైసీపీకి హార్డ్ కోర్ రీజియన్ గా ఉన్న రాయలసీమలో ఎందుకు పార్టీ ఓటమి పాలు అయింది అన్నది కూడా చర్చించారు అని భోగట్టా. ఏది ఏమైనా షాక్ లో ఉన్న వైసీపీకి ఈ ఫలితాల సమీక్షలో కూడా ఏ ఏ అంశాలు ప్రభావితం చేశాయో ఒక పట్టాన బాధపడడం లేదు అని అంటున్నారు.

## బాబు ప్రమాణానికి రేవంత్ రెడ్డి రెడీ !

రేవంత్ రెడ్డి ఇప్పటికే ఫోన్ చేసి చంద్రబాబుని అభినందించారు. బాబు కూడా ఆయనకు తన ప్రమాణ స్వీకారానికి రమ్మని ఆహ్వానించారు. తొందరలో అధికారిక ఆహ్వానం పంపుతామని కూడా చెప్పినట్లుగా భోగట్టా. ఇదిలా ఉండగా ఈ ఫోన్ సంభాషణలో రేవంత్ రెడ్డి ఏపీ తెలంగాణా రాష్ట్ర సమస్యలను పరిష్కరించుకోవడానికి కూడా ప్రయత్నం చేయాలని బాబుని కోరినట్లుగా చెబుతున్నారు. మొత్తం మీద చూస్తే గురు శిష్యులు ఇద్దరూ చాలా కాలానికి ఒకే వేదిక మీద కనిపించే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. ఇక చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఇతర కేంద్ర మంత్రులు ఇతర రాష్ట్రాలకు చెందిన వివిధ రాజకీయ పార్టీల నేతలు హాజరవుతున్నట్లుగా భోగట్టా. అయితే కాంగ్రెస్ నుంచి పెద్దలు హాజరు కారు అని అంటున్నారు. కానీ అదే పార్టీ నుంచి రేవంత్ రెడ్డి హాజరు కావడమే ఒక స్పెషాలిటీగా ఉంటుందని అంటున్నారు.

## సిఐఎస్ఎఫ్ మహిళా కానిస్టేబుల్

తీవ్ర దుమారం రేపుతోంది. హిమాచల్ ప్రదేశ్ లోని మండి నుంచి లోక్సభ ఎన్నికల్లో గెలిచిన రెండు రోజుల వ్యవధిలోనే కంగనా రనౌత్ పబ్లిక్ గా చేదు అనుభవాన్ని చవిచూశారు. సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ పై కంగనా సంచలన ఆరోపణ ఈరోజు మధ్యాహ్నం మూడున్నర గంటల ప్రాంతంలో ఎంపీ కంగనా రనౌత్ ఢిల్లీ వెళ్లేందుకు విమానం ఎక్కుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. యూకే 707విమానంలో చండీగఢ్ విమానాశ్రయం నుండి ఢిల్లీకి వెళ్లేందుకు ఎయిర్పోర్టుకు చేరుకున్న క్రమంలో బోర్డింగ్ పాయింట్ వద్దకు వెళుతున్నప్పుడు తనతో పుల్వీందర్ కౌర్ అనే సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ వాగ్వాదానికి దిగినట్లు కంగనా తెలిపారు. అంతేకాదు ఆ సమయంలో తన చెంపపై పుల్వీందర్ కౌర్ కొట్టారని సంచలన ఆరోపణలు చేశారు. కంగనా చెంప దెబ్బకు కారణమిదే ఢిల్లీ వెళ్లేందుకు బయలుదేరిన కంగనా రనౌత్ బోర్డింగ్ పాయింట్ కు వెళ్తున్న సమయంలో రైతుల నిరసనలపై చేసిన వ్యాఖ్యలతో, రైతులను ఉగ్రవాదులతో పోల్చడంతో అసహనానికి గురైన సిఐఎస్ఎఫ్ సిబ్బంది కుల్వీందర్ కౌర్ కంగనా రనౌత్ చెంప పగలగొట్టారు . ఆందోళన చేస్తున్న రైతులను ఖలిస్థాని ఉగ్రవాదులతో కంగనా రనౌత్ పోల్చడం తో తీవ్ర అసహనం చెందిన సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ కుల్వీందర్ కౌర్ ఆమెను కొట్టారు. చండీగఢ్ విమానాశ్రయంలోనే అభ్యంతరం వ్యక్తం చేసిన కంగనా ఈ ఘటనతో షాక్ అయినా కంగనా రనౌత్ మహిళా కానిస్టేబుల్ కుల్వీందర్ కౌర్ ప్రవర్తనపై తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తూ అధికారుల నుండి వివరణ కోరేందుకు ప్రయత్నించారు. ఇక ఈ ఘటన నేపథ్యంలో ఆమె అనుచరులు మరియు ఇతర సిబ్బంది ఆమెను శాంతింపజేశారు. చంద్రబాబుపై జూనియర్ ఎన్టీఆర్ ట్వీట్ వెనక ఆ వ్యక్తి హస్తం? ఢిల్లీలో సిఐఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ కు ఫిర్యాదు.. అదుపులో కుల్వీందర్ కౌర్ అయితే ఘటన తర్వాత ఢిల్లీ వెళ్లిన కంగనా రనౌత్ అక్కడ సిఐఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ నీనా సింగ్ తో పాటు ఇతర సీనియర్ అధికారులకు ఘటన మొత్తాన్ని వివరించి, బ్రదర్ కానిస్టేబుల్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో కుల్వీందర్ కౌర్ ను అదుపులోకి తీసుకొని విచారణ నిమిత్తం పి ఐ ఎస్ ఎఫ్ కమాండెంట్ ఆఫీస్ కు తరలించారు.

## షర్మిల పదవికి ఎసరు ?

నోటా కంటే తక్కువ వచ్చి చతికిలపడిన పార్టీకి ఈసారి ఏకంగా 2.5 శాతం పైగా ఓట్లు వచ్చాయి. ఆ ఓట్లు అన్నీ కూడా వైసీపీవే అనడంలో సందేహం లేదు. పైగా ఎస్సీ ఎస్టీ మైనారిటీ నియోజకవర్గాలలో వైసీపీకి గట్టి దెబ్బ పడింది. మరో వైపు చూస్తే షర్మిల కడపలో ఎంపీగా కాంగ్రెస్ తరఫున పోటీ చేసి లక్షన్నర దాకా ఓట్లను చీల్చారు. దాంతో పులివెందులలో జగన్ మెజారిటీ తగ్గిపోయింది. అలాగే వైసీపీ ఓటమి పాలు అయింది. ఈ నేపథ్యంలో షర్మిల వల్ల ఏపీ కాంగ్రెస్ కి ఎంతవరకూ మేలు జరిగింది అంటే ఆమె నాయకత్వ పటిమ మీద పోరాట పటిమ మీద సీనియర్లు అయితే పెదవి విరుస్తున్నారు. మరో వైపు చూస్తే పార్టీలో కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ లాంటి వారు షర్మిల మీద హాట్ కామెంట్స్ చేసిన నేపథ్యం ఉంది. ఇపుడు అదే వరసలో ఏపీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకరి పద్మశ్రీ మీడియా ముందు మాట్లాడుతూ షర్మిల మీద తీవ్ర విమర్శలు చేశారు. షర్మిల ఒంటెద్దు పోకడలు పోయారని ఆమె నిందించారు. అంతే కాదు ఆమెకు పార్టీ ఫండ్ ఇస్తే దాన్ని ఆమె దాచుకున్నారు అంటూ కూడా పద్మశ్రీ కామెంట్స్ చేశారు. కేవలం తన వ్యక్తిగత కక్షలు తీర్చుకునేందుకు ఆమె ఏపీ వచ్చి రాజకీయాలు చేస్తున్నారు అని ఆమె అన్నారు. ఎన్నికల ఫండ్ ని ఎవరికీ ఇవ్వకపోవడమేంటి అని ఆమె ప్రశ్నించారు. ఏపీలో కాంగ్రెస్ ఎక్కడా గెలవలేదని, షర్మిల కూడా ఓటమి పాలు అయ్యారని ఆమె దీనిని నైతిక బాధ్యత వహించి తన పదవిని రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తాను కూడా ఏపీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవికి రాజీనామ చేస్తాను ఆమె అంటున్నారు. మొత్తానికి షర్మిల పదవికి ఎసరు పెట్టే విధంగా సీనియర్లు చూస్తున్నారు. ఏపీలో సీఎం గా జగన్ ఉంటేనే షర్మిలకు కాంగ్రెస్ లో ఎంతో విలువ ఉంటుంది అన్నది నిజం అంటున్నారు. అన్న మీద ఆమె పోరాటం వల్ల కలసి వస్తుందని అంచనాతో ఆ పదవి ఇచ్చారు. ఇపుడు ఏపీలో టీడీపీ కూటమి వచ్చింది. దాంతో షర్మిల నాయకత్వం మీదనే చాలా మంది బాహాటంగా విమర్శలు చేస్తున్నారు. కాంగ్రెస్ కేంద్ర నాయకత్వం ఈ విషయంలో ఏ రకమైన నిర్ణయం తీసుకుంటుందో చూడాల్సి ఉంది. షర్మిల వల్ల పెద్దగా లాభం లేదు అనుకున్నపుడు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ చేసే పార్టీ ప్రక్షాళనలో భాగంగా ఏపీ సీటు కూడా ఎగిరిపోవచ్చు అని అంటున్నారు.

# మండపేటలోనే ఉంటా. కార్యకర్తలకు అండగా నిలుస్తా

## అప్పటి గెలుపు ఇప్పటి ఓటమికి జగనే కారణం ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు సంచలన వ్యాఖ్యలు



**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్:**
రాష్ట్రవ్యాప్తంగా కూటమి విజయం సాధించడానికి ప్రధాన కారణం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కృషి అని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. మండపేట విజయలక్ష్మి నగర్ లోని వైసీపీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. 2019లో వైసిపి కి 151 సీట్లు రావడానికి ఇప్పుడు ఘోర ఓటమి చెందడానికి పార్టీ అధినేత జగన్ ఏ కారణమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేక ఓటు పనిచేస్తుందని దీన్ని పసిగట్టలేకపోయామని పేర్కొన్నారు. జగన్ ఎప్పుడు నా బీసీలు నా ఎస్సీలు నా మైనార్టీలు అనేవారని ఆ ఓట్లని ఎక్కడికి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. మండపేట లో ఓటమికి సమీక్షలు చేయాల్సిన పని లేదన్నారు. తాను మండపేట నియోజకవర్గం లోనే ఉంటానని స్పష్టం చేశారు. గత మూడున్నర ఏళ్లుగా ఇక్కడ తానే విధంగా పనిచేశానో అలాగే ఇప్పుడు కూడా అందరికీ అందుబాటులో ఉంటానని ప్రజలకు భరోసా ఇచ్చారు. కార్యకర్తలకు, తనను నమ్ముకున్న వారికి అండగా ఉంటానని పేర్కొన్నారు. గతంలో తాను నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని నాలుగుసార్లు ఓడిపోయానని తెలిపారు. గెలుపు ఓటములు సహజమని చెప్పారు.కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఈ ప్రభుత్వాన్ని వ్యతిరేకించారనేది స్పష్టంగా కనిపిస్తుందని పేర్కొన్నారు. ప్రజలు వ్యతిరేకించడానికి ఓటమికి అనేక కారణాలు ఉన్నాయన్నారు. గెలుపు ఓటములు సహజమని పేర్కొన్నారు. మహా నాయకులు దివంగత ఇందిరా గాంధీ, ఎన్టీ రామారావు సైతం ఓటమి చవిచూసారని పేర్కొన్నారు. భారీ మెజార్టీలు రావడం ప్రజా వ్యతిరేక వ్యతిరేకానికి కారణంగా కనిపిస్తున్నాయని తెలిపారు. తాను 1994లో అప్పటి వుమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎమ్మెల్యే అయినప్పుడు అప్పటి కాంగ్రెస్ పార్టీ కేవలం 26 సీట్లకు పరిమితమైందని తెలిపారు. అప్పుడు కూడా ఇంత ప్రభంజనం తాను చూడలేదని చెప్పారు. అధికారం చేపట్టబోతున్న శాసనసభ్యులు ప్రజా సంక్షేమం కోసం పనిచేయాల్సిన అవసరం ఉంటుందన్నారు. ప్రతిపక్షంగా ఉన్న నాయకులు పార్టీ కార్యకర్తలకు రక్షకులుగా పనిచేయాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు. మండపేట నియోజవర్గంలోని కార్యకర్తలకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు.కార్యకర్తలకు ఆపద వస్తే అర్ధరాత్రి కూడా తాను వచ్చి నిలబడతానని హామీ ఇచ్చారు.కూటమి ఏర్పాటు లో కీలక పాత్ర పోషించిన పవన్ కళ్యాణ్ ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని పేర్కొన్నారు. ప్రమాణ స్వీకారం చేయనున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు మండపేట ఎమ్మెల్యేగా గెలుపొందిన వేగుళ్ళ జోగేశ్వరరావు ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండపేట పురపాలక సంఘ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి,మునిసిపల్ వైస్ చైర్మన్ పిల్లి గణేష్ వైసిపి నాయకులు రెడ్డి రాధాకృష్ణ, ముమ్మిడివరపు బాపిరాజు, పిల్లా వీరబాబు, పెంకె గంగాధరం,సాధనాల శివ భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చయ్యకు మైనార్టీ ముస్లింల శుభభినందనలు



**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్:**
రాజమహేంద్రవరం రూరల్ నుంచి టిడిపి కూటమి అభ్యర్థిగా విజయకేతనం ఎగురవేసిన సీనియర్ నాయకులు గోరంట్ల బుచ్చయ్య చౌదరిని మండపేట నియోజకవర్గ టిడిపి మైనార్టీ నాయకులు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. మండపేట టిడిపి మైనార్టీ సెల్ నాయకులు సల్మాన్ హుస్సేన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నూర్ భాషా సంక్షేమ సంఘం అధ్యక్షులు షేక్ ఇబ్రహీంలు రాజమహేంద్రవరంలోని బుచ్చియ్య చౌదరి స్వగృహానికి చేరుకుని ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా సాలువాతో సత్కరించి పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. మైనార్టీల సంక్షేమానికి చంద్రబాబు నాయుడు కట్టుబడి ఉన్నారని ఆ దిశగా అన్ని సంక్షేమ పథకాలు మైనారిటీలకు అందజేస్తామని ఈ సందర్భంగా బుచ్చియ్య చౌదరి పేర్కొన్నారు.

## సొసైటీ అధ్యక్షులు మూకుమ్మడి రాజీనామాలు



**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్:**
మండపేట నియోజకవర్గం లోని అన్ని సొసైటీ అధ్యక్షులు ముకుమ్మడి గా గురువారం రాజీనామా లు చేశారు. వైస్సార్ ప్రభుత్వం ఓటమి కి నైతిక భాద్యత వహిస్తూ రాజీనామా చేస్తున్నట్లు వారు ప్రకటించారు. మండపేట నియోజకవర్గ వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఓటమికి నైతిక బాధ్యతగా తాము రాజీనామాలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశం లో మండపేట సొసైటీ అధ్యక్షులు పెంకే గంగాధర్,వల్లూరు ముత్యాల సతీష్ కుమార్, టేకి పి. జానకిరామయ్య, కపిలేశ్వరపురం పివివివి రాజు, మాచర కె చంటిబాబు, మాచవరం సత్తి ఈశ్వరరెడ్డి, జెడ్ మేడపాడు తులా శ్రీ రంగారావు, చెల్లూరు చిక్కాల శ్రీరాములు, ఏడిద రామిశెట్టిశ్రీహరి, కేశవరం ముక్కపాటి శ్రీనివాస్, వెదురుపాక సావరం సిరికి కృష్ణరావు, కోరుమిల్లి ఆచంట వీర స్వామి, పసలపూడి సిహెచ్. రామమోహనరెడ్డి, వాకతిప్పా ఎం.గోవిందు,వెలగతోడు ఎం. కోటేశ్వరరావు,కుర్మాపురం పి. సత్తిబాబు, సోమేశ్వరం ఎన్ .వీర రాఘవరెడ్డి, తాపేశ్వరం కె. నాగిరెడ్డి, తదితరులు రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

## వేగుళ్లను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించిన గంగిశెట్టి



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:**
మండపేట నియోజకవర్గం ఇటీవల ఎన్నికల్లో నూతన శాసనసభ్యులుగా ఎన్నికైన వేగుళ్ళ జోగేశ్వరరావును తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మండపేట నియోజవర్గం ఎన్నికల పరిశీలకులు గంగిశెట్టి చంటిబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం మండపేటలోని వేగుళ్ళ స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి భారీ మెజార్టీ సాధించినందుకు అభినందించారు. అనంతరం చంటిబాబు జోగేశ్వరరావుకు పూలమాలవేసి సాల్వతో ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన అన్నారు.

## నిఘా కొనసాగుతుంది బి.కేర్.ఫుల్ జిల్లా ఎస్. పి.ఎస్ శ్రీధర్



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :**
జిల్లా పోలీసు కార్యాలయం, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలా పురం. జిల్లా వ్యాప్తము గా కొనసా గుతున్న మొబైల్ పార్టీలు పెట్రోలింగ్, పోలీస్ పిక్కెట్స్ మరియు పోలీస్ నిఘా జిల్లా ఎస్పీ ఎస్. శ్రీధర్ ఐ.పి.ఎస్. డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 04-06-2024 న జరిగిన ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో ముగిసినప్పటికీ ముందస్తు చర్యలలో భాగంగా జిల్లా ఎస్పీ ఎస్. శ్రీధర్ ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తముగా పోలీసుల నిఘా కొనసాగుతుంది.ఎన్నికల కౌంటింగ్ పూర్తి అయిన సందర్భంగా జిల్లా అంతటా మరియు సమస్యాత్మక గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా మరియు ఎటువంటి ఘర్షణలు చెలరేగకుండా కౌటింగ్ ముందు రోజు నుండి ఏర్పాటు చేసిన పోలీస్ పిక్కెట్స్ కొనసాగుతున్నాయి. జిల్లా పరిధిలోని గ్రామాలలో ఎటువంటి అల్లర్లు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా ప్రతీ పోలీస్ స్టేషన్ సిబ్బంది కౌటింగ్ ముందు రోజు నుండి ఏర్పాటు చేసిన మొబైల్ పార్టీలు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు.జిల్లాలో ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు చేయడానికి గానీ, ఊరేగింపులు చేయడానికి గానీ మరియు సంబరాలు చెయ్యడానికి గానీ అవకాశం లేదన్నారు. అందుకు గెలిచిన పార్టీ నాయకులతో సహా ప్రతీ ఒక్కరూ సహకరిం చాలన్నారు.ఎవరైనా ఘర్షణలకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే పోలీస్ శాఖ తీసుకునే కఠినమైన చట్టపరమైన చర్యలకు బాద్యులు అని, ఎవరూ కూడా చట్టాన్ని అతిక్రమించవద్దని సూచించినారు.

## పునాది అభ్యసనంతోనే ప్రాథమిక విద్య బలోపేతం
### డీఆర్పీలు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి
### సమగ్ర శిక్షా అకడమిక్ మానిటరింగ్ అధికారి పి.రాంబాబు





**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్:**
పునాది అభ్యసనంతోనే ప్రాథమిక విద్య బలోపేతం డీఆర్పీలు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి ప్రాథమిక విద్యలో పునాది అభ్యసనానికి ఎంతో ప్రాధాన్యం ఉందని, తెలుగు, గణితంలో పునాది అభ్యసనంతోనే ప్రాథమిక విద్య బలోపేతం అవుతుందని సమగ్ర శిక్షా అకడమిక్ మానిటరింగ్ అధికారి పి.రాంబాబు పేర్కొన్నారు. రావులపాలెం బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. బాలుర ఉన్నత పాఠశాల ఇన్చార్జ్ హెచ్ఎం కె.రామలక్ష్మి అధ్యక్షతన నిర్వహవంచిన ప్రారంభ సమావేశంలో ఏఎంవో పి.రాంబాబు మాట్లాడుతూ ప్రాథమిక విద్యను బలోపేతం చేసే చర్యల్లో భాగంగా గతేడాది ఎఫ్ఎల్ఎన్ 60 రోజుల సర్టిఫికేట్ కోర్సులో భాగంగా డీఆర్పీలకు శిక్షణ నిర్వహించినట్లు తెలిపారు. తిరిగి జిల్లాలో ఎంపిక కాబడిన 66 మంది డీఆర్పీలకు రెండు రోజుల రిఫ్రెషర్ ట్రైనింగ్ అందిస్తున్నట్లు తెలిపారు. రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. శిక్షణ పొందిన డీఆర్పీలు తిరిగి మండల స్థాయిలో రాష్ట్ర ఉన్నతాధికారులు నిర్ణయించిన తేదీల్లో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎంఈవో%-%2 బి.శ్రీనివాసరాజు మాట్లాడుతూ డీఆర్పీలు శిక్షణను సద్వినియోగం చేసుకుని, తిరిగి మండల స్థాయిలో ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వాలని పిలుపునిచ్చారు. అనంతరం కేఆర్పీలు డి.సుజాతారత్నం, ఎం.రాంబాబు, ఎ.కొండలరావులు డీఆర్పీలకు శిక్షణ ఇచ్చారు. ఎంఈవో సీహెచ్వీ సోమిరెడ్డి, సీహెచ్.ఆంజనేయులు శిక్షణ సమర్ధవంతంగా నిర్వహించేందుకు పర్యవేక్షణ చేశారు. కార్యక్రమంలో జిల్లాలోని 22 మండలాలకు చెందిన డీఆర్పీలు, సీఆర్ఎంటీలు మల్లేశ్వరపు నాగరాజు, మారే రాజాబాబు, మారే శ్రీనివాస్, మొల్లేటి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### ఉత్సాహంగా ఏలేశ్వరం శాఖా గ్రంథాలయంలో
## వేసవి విజ్ఞాన శిబిరాలు ముగింపు



**ఏలేశ్వరం, విశ్వంవాయిస్ న్యూస్,,**
కాకినాడ జిల్లా ఏలేశ్వరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర గ్రంథాలయ సంచాలకులు ఎమ్. ఆర్. ప్రసన్న కుమార్ కుమార్ వారి ఆదేశముల తో తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయ శాఖ (ఉమ్మడి) ఆధ్వర్యంలో ఏలేశ్వరంలో వేసవి శిక్షణ శిబిరములు మన ఏలేశ్వరం గ్రంథాలయంలో ముగింపు ఈ కార్యక్రమము నకు విశ్రాంతి అధ్యాపకులు చెన్నాప్రగడ. సత్య గాంధీ అధ్యక్షతననిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఏలేశ్వరం వారి సహకరాము తో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎ. నాగేశ్వరరావు సెక్రటరీ వుర. రాజబాబు ట్రెజరర్, కప్పల. నాగ భూషణం క్లబ్ సభ్యులు అలమండ.వెంకట దుర్గా ప్రసాద్ ,రెడ్డి జ్యోతుల శ్రీను. పలువురు సభ్యులు పాల్గొన్నారు.ఉపాధ్యా యులురి సోర్సుర్సన్స్,మామిడిరాము విశ్రాంతి ఉపాధ్యాయులు ఏ. బి.వి. ప్రసాద్,మజ్జి.నాగేశ్వరరావు పాల్గొన్నారు. రోజుల పాటు ఈ వేసవి విజ్ఞాన శిబిరాలు ఎంతో అద్వితీయంగానిర్వహించారు. విద్యార్థులు అందరూ ఎంతోఆనం దంగాఉత్సాహంగా పాల్గొన్నారు. రిసోర్స్ పర్సన్స్ అందరికీసత్కరించారు. మెమోంటో లు అందించారు. ఈ వేవిలోనే కాకుండా ఈ అలవాటును ప్రతిరోజు గ్రంథాలయము నకు వచ్చేలాగా విద్యార్థులు తమసమ యాన్నిసద్విని యోగంచేసుకోవాలని అన్నారు యాభైమంది విద్యార్థులుకు ప్రశం సాపత్రాలు బహుమతులు అందించుట జరిగింది. ఈకార్యక్రమంలోవిద్యార్థులు80మంది విద్యార్థులతో పాటు వారు తల్లిదండ్రులు గ్రంథాలయ పాలకులు కవికొండల సత్యనారాయణకూడా పాల్గొన్నారు.

## ప్రత్యేక హెూదా సాధించే సమయం ఆసన్నమైంది ధూళి జయరాజు



**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్:**
కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాట్లు కీలక పాత్ర పోషిస్తున్న చంద్రబాబు నేతృత్వంలో ప్రత్యేక హెూదా సాధించే సమయం ఆసన్నమైందని ఎమ్మార్పీఎస్ నాయకులు ధూళి జయరాజు పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ఈనెల 12 న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న నారా చంద్రబాబు నాయుడు కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో బిజెపి పార్టీకి కీలకంగా మారిన టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్లో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ 100కి 100 శాతం నెరవేరాలంటే ఖచ్చితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా అనే డిమాండ్ ని కేంద్రం ముందు ఉంచాలని కోరారు. అదే సమయంలో విశాఖ ఉక్కు ను ప్రైవేటీకరణ చేయకుండా నిలుపుదల చేయించే హామీని పొందాలని కోరారు. ఈ రెండు హామీలు తో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎంపీలకు కేంద్ర క్యాబినెట్ లో సముచిత స్థానం కల్పించాలని డిమాండ్లలు పెట్టాలన్నారు. నాలుగో సారి భారీ మెజారిటీతో గెలుపొందిన మండపేట నియోజకవర్గ ఎన్డీఏ అభ్యర్థి వేగుళ్ల జోగేశ్వరరావు కు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కోరారు.

## అభ్యర్ధి వేగుళ్లకు స్పీకర్ పదవి
### కమ్మ సామాజికవర్గంకే ఛాన్స్,నాలుగుసార్లు విజేత ఎంపిక



**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్:**
అసెంబ్లీ లో వరసగా 4వ సారి శాసన సభ్యుడిగా మండపేట నియోజక వర్గ ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అడుగిడబోతు న్నారు. ఈ నేపథ్యం లో రాష్ట్ర మంత్రి పదవి ఖాయం అని టిడిపి వర్గాలు చెబుతున్నాయి. కాగా సౌమ్యుడు వివాదరాహితం గా వుండే ఎమ్మెల్యే ను స్పీకర్ పదవి వరిస్తుందని పొలిటికల్ సర్కి ల్స్ లో జోరు గా చర్చ నడు స్తుంది. టిడిపి అధికారం లో ఉంటే స్పీకర్ పదవి ఖచ్చితం గా కమ్మ సామాజి కవర్గం కు కేటాయించడం ఆనవాయితీ. ఈ నేపథ్యంలో డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా నుండి వేగుళ్ల ఈ సారి అవకాశం ఉంది. గుంటూరు జిల్లా పొన్నూరు నియోజక వర్గం ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ పేరు కూడా స్పీకర్ పదవికి వినిపిస్తుంది. ఒకవేళ జన సేన కు కేటాయిస్తే తెనాలి ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్ కు ఇస్తారనేది టాక్.కాగా అనూహ్యం గా వేగుళ్ల పేరు తెర పై రావడం తో ఆయన అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నార్ధు. వేగుళ్ల జోగేశ్వరరావు కు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కోరారు.

విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ
శుక్రవారం/జూన్/7/2024
www.viswamvoice.com





## ఆంధ్రప్రదేశ్‌లో సాక్షి, ఎన్టీవీ, టివి9, 10 టీవీ

# ప్రసారాలు బంద్

**కొన్ని మీడియా సంస్థలపై ఎం.ఎస్.ఓల నిషేధం**

**కొన్ని ఆరోపణతో కేబుల్ ఆపరేటర్ల ఏకగ్రీవ నిర్ణయం**

**ప్రభుత్వ ఆఫీస్లకు 12,000,00 సాక్షి పత్రికల బంద్**

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :**
ఆంధ్రప్రదేశ్ లో సాక్షి, టివి9, ఎన్టీవీ, 10 టీవీ ప్రసారాలు బంద్ అయ్యాయి. ఇవి నీలి మీడియా అనే ఆరోపణలతో కేబుల్ ఆపరేటర్లే వీటిని స్వచ్ఛందంగా నిషేదించారు. రాష్ట్ర ప్రయోజనాలు, అభివృద్ధిని దెబ్బతీసే విధంగా అసత్య వార్తలను వండి వార్చడంతో కేబుల్ ఆపరేటర్లు అందరూ ఏకగ్రీవంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర అభివృద్ధికి ఆటంకం కలిగించేలా వార్తలు ప్రసారం చేస్తే ఊరుకునేది లేదని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎంఎస్ఓ (మాస్టర్ సిగ్నల్ ఆపరేటర్స్)లు ఆయా వార్త సంస్థలను పరోక్షంగా హెచ్చరించారు. రాష్ట్రంలో అధికారం మారి 48 గంటలు గడుస్తున్నా ఆయా ఛానెల్స్ యజమానుల తీరు మారకపోవడం, అందులో పనిచేసే పెయిడ్ జర్నలిస్టులు, యాంకర్లు ఇంకా రాష్ట్రంపై విషం చిమ్మడం, కొత్త ప్రభుత్వం కొలువు తీరకముందే వ్యతిరేక వార్తలతో రెచ్చిపోవడం, రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతినేలా వార్తలు వండి వార్చడం వంటి అంశాలను కేబుల్ ఆపరేటర్లు సీరియస్ గా తీసుకున్నారు. 5 ఏళ్ళూ ఏకపక్షంగా వార్తల్ని ప్రసారం చేసారు. ఇప్పుడు కూడా ఆ తీరు మారకపోతే ఎలా అంటూ స్వచ్ఛందంగా ఆయా ఛానెల్స్ ని బంద్ చేస్తున్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే ఫైబర్ గ్రిడ్ లో కూడా ఈ ఛానెల్స్ తక్షణమే ఆపాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయం ఇంకా అమలులోకి రావాల్సి ఉంది. గురువారం సాయంత్రం నాటికి ఈ ఛానెల్ల ప్లసారాలు మాత్రం యధావిధిగా కొనసాగుతూ ఉన్నాయి. మరో పక్క12,000,00 ల సాక్షి దినపత్రిక సరఫరా, పంపిణీపై కూడా వేటు పడిపోయింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాలు, వాలంటీర్లు ఇలా అందరూ సాక్షి చదవాలని ప్రభుత్వ ఖజానాలోని ప్రజల సొమ్ము కోట్లాది రూపాయలను దుర్వినియోగం చేసి 12,000,00 పత్రికల సంఖ్యను అధికంగా చూపించారు. తాజాగా తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మరు క్షణమే సాక్షి దినపత్రిక 12,000,00 ప్రతులకు ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగంపై ఉక్కు పాదం మోపి ఆపింది. ఇక ప్రభుత్వ కార్యాలయాలకు ప్రభుత్వం తరపున సాక్షి పత్రికను పంపిణీ చేయమని గ్రామాల్లోని సాక్షి దినపత్రికల ఏజెంట్లు ప్రభుత్వ కార్యాలయాలకు గురువారం ఉదయం పత్రిక పంపిణీ చేస్తూనే చెప్పేసారు. గత ప్రభుత్వంలో గత నెల జీతాల చెల్లింపులతో పత్రికల బిల్లును చెల్లించారనీ, ఆ తర్వాత ఈ నాలుగు రోజులకూ బిల్లును చెల్లించాలని కూడా ఏజెంట్లు కోరారు. దీంతో రోజుకు 12,000,00 ప్రతుల చొప్పున పంపిణీని శుక్రవారం నుంచి సాక్షి కోల్పోతోంది. 2019 లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారికం చేపట్టిన తర్వాత కూడా ఇలాగే జరిగింది. ఆంధ్రజ్యోతి దినపత్రిక, ఎబిఎన్ ఆంధ్రజ్యోతి న్యూస్ ఛానల్ పై కూడా ఆంక్షలను విధించారు. కొన్ని ప్రాంతాల్లో కేబుల్ ఆపరేటర్లు ఈ ఛానల్ పై స్వచ్ఛంధ తాత్కాలిక నిషేధం విధించారు. పత్రిక కూడా సరఫరాలోనూ, పాఠకాదరణ పొందడంలోనూ కూడా ఆటుపోట్లకు గురైంది. పైకి కేబుల్ ఆపరేటర్ల స్వచ్ఛంద నిర్ణయంగా కనిపిస్తున్నప్పటికీ వాటిపై లోలోన అధికార పార్టీల వత్తిడులు పనిచేస్తూనే ఉంటాయి. అందువల్ల కేబుల్ ఆపరేటర్లు ప్రభుత్వాల అనధికార హుకుంలకు తలొగ్గుతాయి. నిషేధం ప్రకటిస్తాయి. దానికి ప్రజా ప్రయోజనం ముసుగు తొడుగుతాయి. రాష్ట్ర ప్రజా ప్రయోజనాలు, అభివృద్ధిని దెబ్బతీసే విధంగా వార్తలను వండి వారుస్తూ ఉన్నాయని అభియోగాలను కేబుల్ ఆపరేటర్లు మోపుతారు. నిజానికి ఛానళ్ళలో ప్రసారం అయ్యే అంశాల్లోని సత్యనిష్ఠతో కేబుల్ ఆపరేటర్లకు ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ ఏమాత్రం సంబంధం ఉండదు. వార్తల్లో సత్యనిష్ఠ, స్వీయ నియంత్రణ పాటించడం, పాటించక పోడంపై పూర్తి నియంత్రణ బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలది. అయితే ఈ ప్రభుత్వాలు కూడా పక్షపాతానికి ఒడిగట్టవని బల్లగుద్ది చెప్పలేం. ఉదాహరణకు భారత స్వాతంత్ర్య సంగ్రామ కాలంలో పరాధీన భారతంలో బ్రిటిష్ ఆంగ్లేయ శ్వేత జాతీయుల పాలనలోనూ, స్వాతంత్ర్యానంతరం స్వదేశీ స్వజాతీయుల పాలనలో అత్యయిక పరిస్థితి (ఎమర్జెన్సీ) కాలంలో పత్రికా రంగంపై సాగిన దమనకాండ, నిర్బంధం, నిషేధం గురించి మనలో చాలా మందికి ప్రత్యక్షంగానో, పరోక్షంగానే తెలిసిందే. అయితే నేటి మీడియాపై నిషేధం ముందే ఊహించిందే.

### గొడవలు,అల్లర్లు జరగకుండా

# అప్రమత్తంగా ఉండాలి

**రంగంపేట పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ పి. జగదీష్**





**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :**
రంగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గల వివిధ సమస్యాత్మక గ్రామాలను పరిశీలించి అక్కడ ఏర్పాటు పికెట్ లను, షాడో పార్టీలను మరియు మొబైల్ మూవింగ్ పార్టీలను తనిఖీ చేసి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చేయవలసిన విధులను గురించి అధికారులకు మరియు సిబ్బందికి జిల్లా ఎస్పీ వివరించారు. మంగళవారం రంగంపేట పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి, పోలీస్ స్టేషన్ ఆవరణాన్ని, రిసెప్షన్ సెంటర్, పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన సిసి కెమెరాలను మరియు స్టేషన్ కు ఇవ్వబడిన రైట్ గేర్ ఎక్విప్మెంట్ ను పరిశీలించి, తగిన సూచనలు ఇచ్చినారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బందితో ముఖాముఖి మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని రంగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోగల వివిధ సమస్యాత్మక గ్రామాలను పరిశీలించడం జరిగిందని, ఎటువంటి గొడవలు, అల్లర్లు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి తగు సూచనలు ఇచ్చామని అన్నారు.

### రాజకీయ ఐకాన్

# మల్లాడి కృష్ణారావు

**కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం వెంకటేశ్వరరావు (నానాజీ)**



**కాకినాడ రూరల్ విశ్వంవాయిస్ న్యూస్ :** అభివృద్ధి, సంక్షేమాన్ని స్నేహితులుగా స్వీకరించి, ప్రస్తుత రాజకీయాలకు ఐకాన్ గా నిలిచిన వ్యక్తి మల్లాడి కృష్ణారావు అని కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) అన్నారు. గురువారం యానంలో జరిగిన పుదుచ్చేరి ఢిల్లీ ప్రతినిధి మల్లాడి కృష్ణారావు 61వ జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. కుల,మత బేధం లేకుండా అందర్నీ ఒకే విధంగా చూస్తూ యానం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. నా విజయానికి ఆయన హస్తం ఉందని నేను గర్వంగా చెప్పుకుంటా, మూడు దశాబ్దాలుగా ఉన్న మా స్నేహబంధం ఇలాగే కొనసాగాలని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరారు. అనంతరం పుదుచ్చేరి సీఎం ఎన్. రంగస్వామిని కలిసి అభివాదం చేయగా, ఆయన నూతనంగా ఎమ్మెల్యేగా గెలుపొందిన పంతం నానాజీకి శుభాకాంక్షలను తెలిపారు.

### ప్రతి ఒక్కరు ఇంటి ఆవరణలో

# ఒక మొక్క నాటాలి

*ఎంఈఓ వై సూర్యనారాయణ*



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన రాయవరంలో ఉన్న శ్రీ రామయ్యా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం పై ప్రత్యేక కార్యక్రమం హెచ్ఎం వి .శాంతి సునీత అధ్యక్షతన జరిగినది .ఈ కార్యక్రమంలో ఎంఈఓ వై సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి ఆవరణలోనూ, ఖాళీ ప్రదేశాల్లోనూ, రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటాలన్నారు. హెచ్ఎం శాంతి సునీత మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలన్నారు. దానికి ప్రత్యామ్నాయంగా గుడ్డ సంచులు, జనపనార సంచులు, ఉపయోగించాలన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాలను సమావేశంలో పాల్గొన్న విద్యార్థులకు వివరించారు. అనంతరం టిడిపి సీనియర్ నాయకుడు వుండవల్లి రాంబాబు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.

### లండన్‌లో ఘనంగా జేఎస్పీ అభిమానులు

# విజయోత్సవ సంబరాలు



**కరప, విశ్వంవాయిస్ న్యూస్:** లండన్‌లో జేఎస్పీ అభిమానులు విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. పికాడల్లీ సర్కస్ సెంటర్ వద్ద కరప మండలం పెనగుదురు గ్రామానికి చెందిన నామన లక్ష్మి, సుప్రియ మిత్రుల బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో పార్టీ కార్యకర్తలు, జేఎస్పీ అభిమానులు పాల్గొని కేక్ కట్చేసి, ఒకరికొకరు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. జేఎస్పీ అధినేత పవన్ కళ్యాణ్ పిఠాపురం ఎమ్మెల్యేగా అఖండ విజయం సాధించడంతో పాటు, 21 చోట్ల ఎమ్మెల్యేలు, రెండుచోట్ల ఎంపీలుగా జేఎస్పీ అభ్యర్థులు గెలుపొందినందుకు సంబరాలు జరిపినట్టు నామన లక్ష్మి, సుప్రియలు స్థానిక విలేకరులకు గురువారం ఫోన్లో మెసేజ్ పంపారు.

### శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానం

# అమావాస్య తైలాభిషేకములు

**అన్న ప్రసాదం**

**విరాళాలుగా 1,43,695/-లు ఆదాయం**



**కొత్తపేట జూన్ 6. విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానం నందు గురువారం అమావాస్య సందర్భంగా తైలాభిషేకములు ద్వారా రూ.1,33,075 /-లు మరియు అన్న ప్రసాదం విరాళాలుగా రూ.10,620/-లు మొత్తం వెరసి రూ.1,43,695/- లు ఆదాయం వచ్చినది అని కె. విజయ లక్ష్మి, సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి తెలియజేశారు.

# సార్వత్రిక ఎన్నికలు 2024 ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఎత్తివేత



**కలెక్టర్ మాధవీలత**

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**
మార్చి 16 న కేంద్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూలు విడుదల చేసిన నాటి నుంచి జూన్ 6 వ తేదీ వరకు ఉన్న సార్వత్రిక ఎన్నికలు 2024 ప్రవర్తన నియమావళి గురువారం సాయంత్రం 5 గంటలతో ఎత్తివేస్తున్నట్లు కలెక్టర్ / జిల్లా ఎన్నికల అధికారి డా కే. మాధవీలత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గత 83 రోజులుగా సార్వత్రిక ఎన్నికలు 2024 నేపధ్యంలో జిల్లా లో అమలులో ఉన్న ఎన్నికల ప్రవర్తన నియమావళి ఈరోజు సాయంత్రం 5 గంటల నుంచి ఎత్తివేస్తున్నట్లు కలెక్టర్ మాధవీలత తెలియ చేశారు. ఎన్నికల సమయంలో ఎటువంటి శాంతి భద్రతలకు ఆటంకం లేకుండా సహకరించిన అన్ని వర్గాలు రానున్న రోజుల్లో కూడా అదే విధంగా సహకారం అందించాలని కోరారు. రాష్ట్రంలో మార్చి 16 నుంచి జూన్ 6 వ తేదీ వరకు సార్వత్రిక ఎన్నికల ప్రవర్తన నియమావళి పై కేంద్ర ఎన్నికల కమిషన్ గతంలో ఆదేశాలు జారీచేయడం జరిగిందని తెలిపారు. ఆమేరకు ప్రశాంతంగా, ఎటువంటి హింసాత్మక ఘటనలు చోటు లేకుండా జిల్లాలో ప్రశాంతంగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసినట్లు తెలిపారు. నేటి సాయంత్రం నుంచి ఎన్నికల ప్రవర్తన నియమావళి ఎత్తివేస్తున్నట్లు తెలిపారు.

## సోషల్ మీడియా వేదికగా
## వివాదాస్పద పోస్టులు పెడితే ఉపేక్షించేది లేదు
### వివాదాస్పద పోస్ట్ పెట్టిన వ్యక్తి అరెస్ట్ జిల్లా ఎస్పీ ఎస్.శ్రీధర్



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్:** ఉప్పలగుప్తం మండలం, చల్లపల్లి గ్రామానికి చెందిన వరసాల ముత్యాల రావు అనే వ్యక్తి వాట్సాప్/సోషల్ మీడియాలో వర్గాలను రెచ్చగొట్టే విధంగా వాయిస్ మెసేజ్ పెట్టిడంతో ఉప్పలగుప్తం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి, ముద్దాయిని అరెస్ట్ చేశామన్నారు. వివాదాస్పద పోస్ట్ లను ఫార్వర్డ్ చెయ్యడం కూడా నేరమే. ఈ కేసులో ఈ పోస్ట్ ను ఫార్వర్డ్ చేసిన వ్యక్తులను కూడా గుర్తించి అరెస్ట్ చెయ్యడం జరుగుతుందన్నారు. ఎవరైనా సోషల్ మీడియా లో కులాల మధ్యలో గొడవలు రెచ్చగొట్టేలా ఈ విధమైన సంఘటనలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకుం టామని ఎస్పీ హెచ్చరించారు.ఎవరైనా వాట్సాప్ గ్రూప్లో/సోషల్ మీడియా లో కులాల మధ్యలో గొడవలు వచ్చేలా మెసేజ్లు పెడితే గ్రూప్ అడ్మిన్ ఆ మెసేజ్ ను వాట్సాప్ గ్రూప్లో వెంటనే డిలీట్ చేసి ఆ వ్యక్తిని వెంటనే వాట్సాప్ గ్రూప్ నుండి తొలగించాలన్నారు అలా చెయ్యని ఎడల అడ్మిన్ మీద కూడా చర్యలు తీసుకుంటామని ఎస్పీ శ్రీధర్ అన్నారు.సోషల్ మీడియా పోస్టులపై పోలీస్ శాఖ నిరంతర నిఘా ఉంటుందనే విషయాన్ని గుర్తించుకోవాలన్నారు.

## చంద్రబాబు, లోకేష్ కలసిన
## ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్యప్రభ



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగు దేశం జాతీయ పార్టీ అధ్యక్షుడు, కుప్పం శాసనసభా నియోజకవర్గం ఎమ్మెల్యే, కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆయన కుమారుడు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి, మంగళగిరి శాసనసభ నియోజకవర్గం తాజా ఎమ్మెల్యే నారా లోకేష్ ను ప్రత్తిపాడు శాసనసభ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంఛార్జినేత, తాజా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడులోని తన నివాసం నుంచి ఉదయం బయలుదేరి మంగళగిరి వెళ్లిన సత్యప్రభ తండ్రి, కొడుకులను వారి స్వగృహంలో మధ్యాహ్నం పూట కలిసారు. తనకు ఎన్.డి.ఏ తరపున ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థిత్వం ఇచ్చి, ఆపై గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపి తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ నెల 12 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న చంద్రబాబుకు ముందస్తుగా సత్యప్రభ శుభాకాంక్షలు తెలిపారు. మీ తండ్రీ, తనయులు ఇరువురి ఆశీస్సులతో, మార్గనిర్దేశంలో తన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని, పార్టీ నిర్ణయాలను శిరసా వహించి పాటించి పార్టీ గౌరవానికి తగిన రీతిలో ఎమ్మెల్యేగా తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తానని తండ్రీ తనయుల ద్వయానికి సత్యప్రభ మరో మారు పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా లోకేష్ సత్యప్రభతో మాట్లాడుతూ... దివంగతనేత, వరుపుల రాజా ఆశయాలను నెరవేర్చడం కోసం అద్భుతంగా పని చేసారు అంటూ సత్యప్రభ పోరాట స్ఫూర్తిని, పని తీరును లోకేష్ మెచ్చు కున్నారు. ఆమె విజయానికి అభినందించారు. కాగా... మాజీ మంత్రి యనమల రామకృష్ణుడుని తునిలోని ఆయన నివాసంలో సత్యప్రభ బుధవారం మధ్యాహ్నం మర్యాద పూర్వకంగా కలిసారు. తుని నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ తాజాగా శాసనసభ్యురాలిగా ఎన్నికైన, యనమల ప్రియ పుత్రిక యనమల దివ్యకు పుష్ప గుచ్చాన్ని ఇచ్చి ఆమె విజయానికి సత్యప్రభ అభినందనలు తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా కార్య నిర్వహణ సంఘం కార్యదర్శి కరణం సుబ్రహ్మణ్యం ఓ ప్రకటనలో హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా ఛాంబర్ అధ్యక్షులు తాతాజీ జన్మదిన వేడుకలు




**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**

ది.అసోసియేషన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కల్వకొలను తాతాజీ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని ఆయన స్వగృహం వద్ద గురువారం అభిమానులు జన్మదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఛాంబర్ లోని వ్యాపారస్తులు, పట్టణ ప్రముఖులు స్వయంగా ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపి కేకు కోసి వేడుకలు నిర్వహించారు. తన పుట్టినరోజు సందర్భంగా తనకు శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ తాతాజీ ధన్యవాదాలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రాబ్యాంక్ మాజీ డైరెక్టర్ పరసా పరమేశ్వరరావు, యెండూరి హైట్స్ అధినేత యెండూరి రాఘవ నాగేశ్వరరావు, మున్సిపల్ ప్రతిపక్ష నేత యేడిద శ్రీను, వైసీపీ నేత వంటెద్దు వెంకన్నాయుడు,బిజెపి జిల్లా కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు,ఎస్. టి . యు. నేత నాగిరెడ్డి శివ ప్రసాద్, వాకపల్లి శ్రీను, మహిపాల తాతాజీ, అమలాపురం ఛాంబర్ లోని యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు, పట్టణ వ్యాపారులు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## అత్యంత ప్రేక్షకాదరణతో జీతెలుగు డ్రామా జూనియర్స్ సీజన్-7 ప్రారంభం

**ముఖ్య అతిథిగా తెలంగాణ మంత్రి సీతక్క,ఈ ఆదివారం జూన్9న,సా 6:00 గంటలకు**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఎప్పటికప్పుడు కొత్తకొత్త షోలు, సీరియల్స్ రెట్టింపు వినోదాన్ని అందించే జీతెలుగు ఈ వారం మరో రెండు సర్ ప్రైజ్ అందిచేందకు సిద్ధమైంది. అత్యంత ప్రేక్షకాదరణ పొందిన జీ తెలుగు డ్రామా జూనియర్స్ కొత్త సీజన్ ప్రారంభం కానుంది. విజయవంతంగా 6 సీజన్లు పూర్తిచేసుకున్న జి తెలుగు డ్రామా జూనియర్స్ 7వ సీజన్ కు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క పాల్గొంటున్నారు.ఈ ఆదివారం జూన్ 9న, సా 6:00 గంటలకు! ప్రతి ఆదివారం రాత్రి 9:00 గంటలకు. అంతేకాదు భావోద్వేగం నిండిన కథతో ప్రేక్షకుల హృదయాలను తాకే కథతో రూపొందుతున్న సరికొత్త సీరియల్ మేఘసందేశం,జూన్ 10నుంచి ప్రారంభం, సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు రాత్రి 7:30 గంటలకు!! ప్రసారం కానున్నది.జీ తెలుగు పాపులర్ షో డ్రామా జూనియర్స్ సీజన్ 7ను ఈ ఆదివారం గ్రాండ్ లాంచ్ ఎపిసోడ్ తో ప్రారంభించనుంది. కొన్నేళ్లుగా అందరి హృదయాలను గెలుచుకున్న పాపులర్ కిడ్స్ రియాలిటీ షో ఏడో సీజన్ కోసం తెలుగు బుల్లితెరపైకి రీఎంట్రీ ఇస్తోంది. డ్రామా జూనియర్స్ సీజన్ 7కు కూడా సీనియర్ నటి జయప్రద జడ్జిగా కొనసాగనున్నారు. టాలీవుడ్ కమెడియన్, దర్శకుడు బలగం వేణు, అందాల నటి పూర్ణ కూడా న్యాయనిర్ణేత లుగా వ్యవహరించి పిల్లల్లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించను న్నారు. ఆరు సీజన్లను విజయవం తంగా పూర్తి చేసుకున్న జీ తెలుగు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ అంతటా ఉన్న దాగి ఉన్న ప్రతిభావంతులను తెరపైకి తీసుకురావడానికి సిద్ధంగా ఉంది. చిన్న పిల్లలను కళాకారులు గా ఎదగడానికి, ప్రేక్షకులను అలరించడానికి జీ తెలుగు అద్భుత అవకాశాన్ని అందిస్తోంది.ఇక ఈ సీజన్ కి ప్రముఖ నటుడు, నిర్మాత శ్రీరామ్ వెంకట్ వ్యాఖ్యాతగా, పడమటి సంధ్యారాగం సీరియల్ అధ్య, రామలక్ష్మి మెంటర్స్ గా వ్యవహరిస్తున్నారు.యాంకర్ గా శ్రీరామ్, వెంకట్ హుషారు, మెంటర్స్ జోరు కలిసి ఈ సీజన్ అద్భుతమైన ప్రదర్శన ఇవ్వబోతున్నారు.

## జ్యోతుల వెంట నడవడం పూర్వజన్మ సుకృతం



**జగ్గంపేట,విశ్వం వాయిస్ న్యూస్:** మా గురువర్యులు జ్యోతుల నెహ్రూ దళిత గళం అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఊరూరా మావంటి నాయ కులను తిప్పి తెలుగుదేశం పార్టీ విజ యానికి కృషి చేశారని అన్నారు. ఆయన వెంట నడవడం తన పూర్వ జన్మ సుకృతం అని పేర్కొన్నారు. టిడిపి ప్రభుత్వం మంచి విద్య, వైద్య, ఉపాధి కల్పిస్తుందని భరోసా ఇచ్చారు. సబ్ ప్లాన్ నిధులు ఎస్సీ ఎస్టీలకు అమలు చేయవలసిన పథకాలు యదార్థంగా కొనసాగుతాయని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో గంజాయి, గుడుంబా లను అరికట్టి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించి, ఆర్థిక భరోసా ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. టిడిపి జనసేన బిజెపి కూటమిని గెలిపించిన ప్రజలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## యువత అభివృద్ధి చెందేలా అడుగుల వేయాలి

**డా.మహేంద్ర కుమార్, డా.హరి కుమార్,డా.హిప్నో పద్మా కమలాకర్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఎన్నికల్లోవిజయ దుందుభి మోగించిన మోడీ, చంద్ర బాబు ,పవన్ కళ్యాణ్ కూటమికి శుభాకాంక్షలని ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండి యా అధ్యక్షురాలు డా. హిప్నో పద్మా కమలాకర్,సైకియాట్రిస్ట్ డా.ఆర్.హరి కుమార్, ఇంటర్ నేషనల్ లయన్స్ క్లబ్ మెంబెర్స్ సైకియాట్రిస్ట్ డా.జి.మహేంద్ర కుమార్, సి.హెచ్. గోపాల్ కృష్ణ, బిల్డర్ జె.టి.విద్యా సాగర్, జోన్ చైర్ పర్సన్ బి.వినయ్, డా.వి.జే.క్యార్లిన్,అన్నమయ్య జిల్లా అధ్యక్షురాలు షహినా,ప్రధాన కార్యదర్శి డా.జి.వీరభద్రం,సినియర్ అడ్వకేట్ జి.కృష్ణవేణి, బిజినెస్ వుమెన్ శోభా రాణి తెలిపారు. యువత అభివృద్ధి అనే అంశంపై సమావేశం నిర్వహించారు. యువత ఎలా ముందుకు వెళ్ళాలో తెలియక మానసిక సమస్యలకి లోనవుతున్నారన్నారన్నారని తెలిపారు. చదివిన చదువులకు తిలోదకాలిచ్చి ఆత్మహత్యల వైపు అడుగులు వేస్తూ, మూఢనమ్మకాలతో బయటకు రాలేక తనువు చాలిస్తున్నారున్నారు. యువత అభివృద్ధి చెందితే ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలుస్తుందన్నారు. అందుకే యువత అభివృద్ధి చెందేలా ఆ దిశగా కొత్త ప్రభుత్వం ప్రయత్నాలు చేయాలని కోరారు.

## నిన్ను చంపేస్తాం అంటూ బెదిరింపు
## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పని చేశాడని రాడ్డుతో దాడి

**టీడీపి వారి నుంచి మా కుటుంబానికి ప్రాణరక్షణ కల్పించాలి బాధితుడు కుటుంబ సభ్యులు ఆవేదన**





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు పనిచేశాడని తెలుగుదేశం పార్టీకి చెందిన కొందరు వ్యక్తులు పై దాడి చేసిన సంఘటన రాజమహేంద్రవరం లో సంచలనం సృష్టించింది. కోటిలింగాల పేట,అదితి వీధికి చెందిన పాలిక వెంకట సాయిదుర్గ ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున చురుకుగా ప్రచారం చేశాడని కక్షపెంచుకొని అదే ప్రాంతానికి చెందిన కొల్లి నాని, సింహ బాల, కొల్లి శివలు జూన్ 4వ తేదీ ఎన్నికల కౌంటింగ్ జరిగిన సమయంలో కోటిలింగాలు పేట అర్తి వద్ద కు పనిమీద వెళ్లిన పాలిక వెంకట సాయి దుర్గపై రాడ్తో దాడి చేశారు.ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన పాలిక వెంకట సాయి దుర్గ గాయాలతోనే త్రి టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అనంతరం యువకుడిని కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా బాధితుడు తల్లి పాలిక పార్వతి, తండ్రి సత్యనారాయణ సోదరి రామలక్ష్మీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కి చెందిన కొల్లి నాని,సింహ బాల,కొల్లి శివలు నుంచి మా కుటుంబానికి ప్రాణ రక్షణ కల్పించాలని అన్నారు.ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రచారం చేసినందుకు కక్ష పెంచుకొని ఈ ముగ్గురు తమ కుమారుడు పై రాడ్డుతో దాడి చేసి చంపేస్తామని బెదిరించారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలిక వెంకట సాయి దుర్గను చంపేస్తామని బెదిరిస్తున్నారని ఆరోపించారు.రాడ్డుతో దాడి చేసి నాలుగు రోజుల అయినప్పటికీ నిందితులను అరెస్టు చేయలేదని, పోలీసులు వారికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి నుంచి ఎమ్మెల్సీ రిపోర్టు రాకుండానే తూతూ మంత్రం గా కేసు నమోదు చేసి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. ఈ సంఘటనలో దాడికి పాల్పడిన నిందితులను అరెస్టు చేసి తమకు న్యాయం చేయాలని కోరారు.తమ కుటుంబానికి ప్రాణరక్షణ కల్పించాలని పోలీసులను కోరారు.

## పార్టీపదవికి రాజీనామా



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో వై ఎస్ ఆర్ సి పి పార్టీ పరాజయానికి నైతిక బాధ్యత వహిస్తూ డా.బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వై ఎస్ ఆర్ సి పి ఉపాధ్యక్ష పదవికి అమలాపురం రూరల్ బండారులంక గ్రామానికి చెందిన వూటుకూరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి రాజీనామా చేసినట్లు గురువారం ప్రకటించారు.... రాజీనామా పత్రాన్ని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన రెడ్డి కి, జిల్లా అధ్యక్షునికి పంపించానన్నారు.

## ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణను
### మర్యాదపూర్వకంగా కలిసిన బిషప్ జార్జి పపాప్






**పి. గన్నవరం / అంబాజీపేట విశ్వం వాయిస్ న్యూస్ :** ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఘనవిజయం సాధించిన ప్రజా విజేత ఎమ్మెల్యే గిడ్డి సత్యనా రాయణ ను అంబాజీపేటకు చెందిన సిపిహెచ్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ జల్లి బిషప్ జార్జి పపాప్ గురువారం మర్యాదపూర్వకంగా పి. గన్నవరం జనసేన క్యాంపు కార్యాలయంలో కలిసి అభినందనలు తెలిపారు . ఎమ్మెల్యే సత్యనారాయణ ను పూల బొకేతో, సాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిషప్ జార్జి పపాప్ గిడ్డి సత్యనారాయణకు ప్రత్యేక ప్రార్థన చేశారు.

## బొడ్డుకు కృతజ్ఞతాభినందనలు తెలిపిన బత్తుల దంపతులు



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:**
రాజానగరం నియోజకవర్గం ఎన్డీఏ అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ ఇటీవల ఎన్నికల్లో 34048 ఓట్ల మెజారిటీతో ఘనవిజయం సాధించిన విషయం పాఠకులకు విధితమే. గురువారం బత్తుల బలరామకృష్ణ వెంకట లక్ష్మీ దంపతులు బొడ్డుకు కృతజ్ఞతాభినందనలు తెలియజేసి ఘనంగా సత్కరించారు. బూరుగుపూడి గేటు వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బత్తుల దంపతులు రాజానగరం నియోజకవర్గం తెదేపా ఇన్చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి, తెదేపా శ్రేణులు ఇటీవల జరిగిన ఎన్నికల్లో పూర్తి సహాయ సహకారాలు అందించినందుకుగాను బత్తుల దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి బొడ్డు, తెదేపా శ్రేణులకు కృతజ్ఞత అభినందనలు తెలియజేశారు. అనంతరం బత్తుల దంపతులు బొడ్డు వెంకటరమణ చౌదరికి పూలమాలవేసి సాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు తనకాల నాగేశ్వరరావు, కంటే నాగ కేశవరావు, మార్ని రాము, అడపా వీరబాబు, కంటే గణపతి, గండి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దగ్గుబాటి పురంధేశ్వరి కలిసి ఆశీర్వాదం అందుకున్న బత్తుల దంపతులు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలిగా అత్యధిక మెజారిటీతో గెలుపొందిన దగ్గుబాటి పురంధేశ్వరి ని వారి కుటుంబసభ్యులైన ఆమె భర్త దగ్గుబాటి వెంకటేశ్వరరావు ని, కుమారుడు హితేష్ చెంచురామ్ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి చిరు సత్కారం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, బత్తుల వెంకటలక్ష్మి దంపతులు ఆశీర్వాదం తీసుకున్నారు.

## పంతం నానాజీకు శెట్టి బ్రదర్స్ శుభాకాంక్షలు




**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:**
కూటమి కాకినాడ రూరల్ అభ్యర్థిగా జిల్లాలో అత్యధిక మెజారిటీతో ఎన్నికైన పంతం నానాజీకు నియోజకవర్గ ప్రజల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. సూర్యారావుపేట గ్రామానికి చెందిన జనసేన పార్టీ బిసి నాయకులు శెట్టి బాబురావు బ్రదర్స్ ఆధ్వర్యంలో నానాజీని జనసేన పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నానాజీకి మిఠాయి తినిపించారు. రూరల్ లో అవినీతిలేని మంచి పరిపాలన ప్రజలకు పంతం నానాజీ అందిస్తారని ఆనందం వ్యక్తం చేశారు.

# చంద్రబాబు పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది

### రాష్ట్రంలో అధిక స్థానాలు... ఆదిరెడ్డి వాసుకు అధిక మెజార్టీ రావాలని మొక్కుకున్నాం
### టీడీపీ రాజమండ్రి పార్లమెంట్ మహిళ కమిటీ అధ్యక్షురాలు మాలే
### తోట వీధి గణపతుడికి ప్రత్యేక పూజలు, 108 ముత్తైదువు... 108 బిందెలతో అభిషేకం



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**
ఇక రాష్ట్రం చంద్రబాబు నాయుడి పాలనలో సుభిక్షంగా ఉంటుందని, ప్రజలు సుఖంగా ఉంటారని తెలుగుదేశం పార్టీ రాజమండ్రి పార్లమెంట్ మహిళ కమిటీ అధ్యక్షురాలు మాలే విజయలక్ష్మి అన్నారు. గతంలో అన్యాయంగా జైలుకు వెళ్లి చంద్రబాబు నాయుడు, ఆదిరెడ్డి అప్పారావు, ఆదిరెడ్డి వాసులు క్షేమంగా విడుదల కావాలని, అలాగే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధిక సీట్లు సాధించి అధికారంలోకి రావాలని, ఆదిరెడ్డి శ్రీనివాస్ రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీ రావాలని గతంలో మాలే విజయలక్ష్మితో పాటు స్థానిక 31వ డివిజన్ మహిళలు అన్నపూర్ణమ్మపేటలోని తోట వీధిలో ఉన్న వినాయకుడి ఆలయంలో 108 మంది ముత్తైదువులతో 108 బిందెలతో అభిషేకం చేస్తామని మొక్కుకున్నారు.ఆ మొక్కు ప్రకారం బుధవారం మాలే విజయలక్ష్మి ఆధ్వర్యంలో 108 మంది ముత్తైదువులు 108 బిందెలతో ఆ గణపతికి జలాభిషేకం చేయడంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాలే విజయలక్ష్మి మాట్లాడుతూ తమ మొక్కులను ఆ విజయ గణపతి ఆలకించారని అన్నారు. జైలుకు వెళ్లిన చంద్రబాబు నాయుడు, ఆదిరెడ్డి అప్పారావు, ఆదిరెడ్డి వాసులు క్షేమంగా విడుదలయ్యారని అన్నారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధిక సీట్లు గెలుపొందడంతో పాటు, ఆదిరెడ్డి శ్రీనివాస్ రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యేగా విజయం సాధించడమే కాకుండా అత్యధిక మెజార్టీ వచ్చిందన్నారు. ఈ విజయానంతటికీ ఆ వినాయకుడి ఆశీసులతో పాటు ప్రజల అండ కూడా ఉందన్నారు. కూటమి నేతల్కైన చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్, మోడీల హయాంలో ఇకపై రాష్ట్ర ప్రజలందరికీ మంచే జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి పార్లమెంట్ మహిళ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి మీసాల నాగమణి, తెలుగు మహిళ రాష్ట్ర కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి తురకల నిర్మల, నగర అంగన్ వాడీ కమిటీ అధ్యక్షురాలు బోను ఈశ్వరి, కార్యదర్శి బి ఆదిలక్ష్మి, మహిళలు కోన సత్య, నాగలక్ష్మి, చంద్రకళ, కృష్ణవేణి, నాగలక్ష్మి, వీరవేణి, సూర్యకుమారి, జయ, భాను, సత్య, ఈశ్వరి, మహాలక్ష్మి, లక్ష్మి, 31వ డివిజన్ గౌరవాధ్యక్షులు పల్లా సత్యనారాయణ, కార్యదర్శి వీరా రాము, రొక్కం మల్లేష్, పేరిశెట్టి సత్తిబాబు, కరాటి బాలా తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజల్ని ఇబ్బందులు పెట్టిన వైసీపీ అహంకార అస్తవ్యస్త కక్షపూరిత పరిపాలనకి ప్రజల ఇచ్చిన గొడ్డలి పెట్టు తీర్పు గండ్రోతు వీరగోవిందరావు



**కొత్తపేట రావులపాలెం,విశ్వం వాయిస్ న్యూస్:**
నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎన్డీఏ కూటమికి ప్రజలంతా పట్టం కట్టారు.కూల్చివేతలతో మొదలైన వైసీపీ అరచకాన్ని ప్రజలే కూల్చేశారు నియోజకవర్గ అభివృద్ధి కోసం జనం బండారుసత్యానందరావును గెలిపించారు అహంకార అస్తవ్యస్త కక్షపూరిత పరిపాలనకి ప్రజలిచ్చిన గొడ్డలిపెట్టు తీర్పు ఇది దేశ రాష్ట్ర చరిత్రను తిరగరాస్తూ అద్భుతమైన విజయాల్ని కూటమికి అందించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన.బీజేపీ కొత్తపేట అసెంబ్లీ కో కన్వీనర్. గండ్రోతు వీరగోవిందరావు.రాష్టంలో అరచకమైన పాలనను సాగించిన జగన్ కి సరైన సమయం చూసి ప్రజలంతా పవర్ కట్ చేశారని నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎన్డీఏ అభ్యర్థి బండారు కు విజయం కట్టబెట్టారని బీజేపీ కొత్తపేట అసెంబ్లీ కో కన్వీనర్ గండ్రోతు వీరగోవిందరావు అన్నారు ఓట్లు చీలనివ్వకుండా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఎన్డీఏ కూటమిని ఏకదాటిపైకి తీసుకొచ్చి వైసీపీని అంధపాతాలంలోకి నెట్టేశారన్నారు.నరేంద్రమోదీ నాయకత్వంలో ప్రజలంతా ఎన్డీఏ కూటమికి పట్టం కట్టడంతో ఆయన ఆనందంతో హర్షం వ్యక్తం చేశారు మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలో గురువారం నాడు ఆయన స్వగృహంలో గండ్రోతు మాట్లాడుతూ రాష్ట్ర దేశ అభివృద్ధి కోసం అటు కేంద్రంలోను ఇటు రాష్టంలోను ఎన్డీఏ కూటమిని ఆదరించిన ప్రజానీకానికి హృదయ పూర్వకంగా శిరస్సు వంచి నమస్కారాలతో ధన్యవాదాలు తెలియజేశారు దేశాభివృద్ధి దేశ భద్రత దేశ రక్షణ ప్రజా శ్రేయస్సు కోసం పాటు పడుతున్న ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంపై నమ్మకంతో ప్రజలందరు విశ్వాసం ఉంచారన్నారు. మోడీపై బీజేపీ ఎన్డీఏకూటమిపై విపక్షాలు ఎన్ని దుష్ప్రచారాలు చేసిన ఎన్డీఏ ప్రభుత్వం హ్యాట్రిక్ సాధించిందన్నారు ముచ్చటగా మూడోసారి మోడీ ప్రధాని కాబోతున్నారని దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిస్తూ ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దుతారన్నారు కూల్చివేతలతో మొదలైన జగన్ ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలే ఓట్ల రూపంలో కూల్చేసి తగిన గుణపాఠంచెప్పారన్నారు. గంజాయితో యువత భవిష్యత్తును నాశిరకమైన మద్యంతో జనాల్ని రాష్ట్రాన్ని నాశనం చేసి న వైసీపీ దగా ప్రభుత్వానికి తిరిగి అవకాశం ఇవ్వకుండా జనసేన బీజేపీ టీడీపీ ఎన్డీఏ అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలన్నారు గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అధికార మదంతో అక్రమాలు దౌర్జన్యాలతో అరాచక పాలన సాగించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు యావత్తు ప్రజానికమంత బుద్ధి చెప్పారన్నారు అభివృద్ధిని గాలికొదిలేసి రాష్టాన్ని చీకట్లోకి నెట్టేసిన అధికార వైసీపీకి జనాల ఆశీర్వాదంతో తెలుగుదేశం బీజేపీ జనసేన కూటమి శ్రేణులంతా పవర్ కట్ చేశారన్నారు ఏళ్ల తరబడి కొత్తపేట నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి కుంటి పడడంతో నియోజకవర్గ అభివృద్ధి కోసం శాంతి భద్రతలను కాపాడే ప్రజా నాయకుడిగా పేరొందిన బండారు సత్యానందరావును భారీ మెజారిటీతో శాసనసభ్యులుగా గెలిపించారని వీరగోవిందరావు అన్నారు.అభివృద్ధి కోసం నాలుగో సారి అసెంబ్లీకి పంపుతూ అండగా నిలిచిన నియోజకవర్గ ప్రజలకుఅభివృద్ధికి బండారు నిరంతరం కృషి చేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు అన్ని వర్గాల ప్రజల్ని ఇబ్బందులు పెట్టిన వైసీపీ అహంకార అస్తవ్యస్త కక్షపూరిత పరిపాలనకి ప్రజల ఇచ్చిన గొడ్డలి పెట్టు తీర్పు ఇదన్నారు.ఐదేళ్లగా జగన్ ప్రభుత్వం తీసుకున్న చర్యలతో ఇబ్బందులను ఎదుర్కొంటు విలవిలలాడిపోయిన ప్రజలంతా సార్వత్రిక ఎన్నికల్లో గట్టి తీర్పు ఇచ్చి వైసీపీ అభ్యర్థులను ఓటుతో ఓడించి ఇంటికి పంపారన్నారు వైసీపీ ఐదు సంవత్సరాలుగా చేసిన ప్రజావ్యతిరేక పనులు చర్యలు నుండి విముక్తి పొందేందుకు రాష్ట్ర వ్యాప్తంగా జనాలు ఎంత కసిగా ఓటేశారో వెలువడిన ఫలితాలను చూస్తేనే అర్ధమవుతుంది దేశం నలు మూలాల భారతీయ జనతా పార్టీ వికసించింది.ప్రజలు ఎన్డీఏ కూటమికి మద్దతుగా నిలిచారు. అరుణాచల్ ప్రదేశ్. సిక్కిం.ఆంధ్రప్రదేశ్. ఒడిశాలో డబుల్ ఇంజన్ సర్కారు ఏర్పాటు కానుందన్నారుఅభివృద్ధి సంక్షేమ కోసం కృషి చేసే విజేతలు నరేంద్ర మోడీకి.టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కి బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరికి బండారు సత్యానందరావు. గంటి హరీష్ మాధుర్ లకు వీరగోవిందరావు శుభాకాంక్షలు తెలియజేశారు మూడు పార్టీల నాయకులు కార్యకర్తల సమన్వయంతో ఓట్లు బదిలీలతో ఎన్డీఏకి అద్భుతమైన విజయాలు దక్కాయన్నారు కూటమి విజయానికి కృషి చేస్తు సహాయ సహకారాలను అందించిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతతో ఆయన ధన్యవాదాలు తెలిపారు మోడీచంద్రబాబు అనుభవంతో పవన్ కళ్యాణ్ సారధ్యంతో అభివృద్ధికి బాటలు వేసేందుకు ముందుకు సాగుతామన్నారు

# సోమాలమ్మ అమ్మ వారికి తీర్చుకున్న మొక్కు బోనుఈశ్వరి

## మంచి పాలన వచ్చింది,ప్రజలకు మేలు జరుగుతుంది

### అమ్మ వారు ఆశీర్వదించారు,కూటమి అధికారంలోకి వచ్చింది
### టీడీపీ నగర అంగన్‌వాడీ కమిటీ అధ్యక్షురాలు బోను ఈశ్వరి
### 108 మంది మత్తైదువులు...108 బిందెలతో అమ్మవారికి జలాభిషేకం... ప్రత్యేక పూజలు



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**
సోమాలమ్మ అమ్మవారి ఆశీర్వాద బలంతో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడి నాయకత్వంలో మంచి పాలన వచ్చిందని...జగన్ పాలనలో అష్టకష్టాలు పడిన ప్రజలకు ఇకపై మేలు జరుగుతుందని తెలుగుదేశం పార్టీ నగర అంగన్‌వాడీ కమిటీ అధ్యక్షురాలు బోను ఈశ్వరి అన్నారు. కూటమికి అధికారం...ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అధిక మెజార్టీతో విజయం సాధిస్తే 108 మంది ముత్తైదువులతో 108 బిందెలతో జలాభిషేకం, ప్రత్యేక పూజలు చేస్తామని బోను ఈశ్వరి స్థానిక 29వ డివిజన్ కొత్తపేటలోని సోమాలమ్మ అమ్మ వారికి గతంలో మొక్కుకున్నారు.అయితే ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించడం, ఆదిరెడ్డి శ్రీనివాస్ రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో పాటు 70 వేలకు పైగా మెజార్టీ రావడంతో గురువారం సాయంత్రం అమ్మ వారికి మొక్కును తీర్చుకున్నారు.బోను ఈశ్వరి కొత్తపేటలోని తమ నివాసం దగ్గర నుంచి రాజమండ్రి పార్లమెంట్ మహిళ కమిటీ అధ్యక్షురాలు మాలే విజయలక్ష్మితో పాటు పసుపు చీరులు ధరించిన అధిక సంఖ్యలో మహిళలతో నీళ్ల బిందెలు పట్టు గరగ నృత్యాలతో సోమాలమ్మ అమ్మ వారి ఆలయానికి చేరుకుని అక్కడ అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసి జలాభిషేకం చేశారు. అనంతరం బోను ఈశ్వరి, మాలే విజయలక్ష్మి మాట్లాడుతూ గతంలో తమ నాయకులు నారా చంద్రబాబు నాయుడు, ఆదిరెడ్డి అప్పారావు, ఆదిరెడ్డి శ్రీనివాస్‌లను అన్యాయంగా అరెస్టు చేసి జైల్లో పెట్టిన సమయంలో వారు క్షేమంగా విడుదలయ్యేలా చూడాలని అమ్మ వారికి మొక్కుకున్న నేపథ్యంలో వారు క్షేమంగా విడుదల కావడంతో మొక్కును తీర్చుకోవడం జరిగిందన్నారు. కూటమికి అధికారం రావాలని, ఆదిరెడ్డి శ్రీనివాస్ ఘన విజయం సాధించాలని మొక్కుకోగా అమ్మ వారు ఆ కోరికను తీర్చారని, దీంతో మొక్కు తీర్చుకోవడం జరిగిందన్నారు. ప్రజలకు కష్టాలు వస్తే వాటిని తీర్చేందుకు తమ నాయకులు నారా చంద్రబాబు నాయుడు, ఆదిరెడ్డి అప్పారావు, ఆదిరెడ్డి శ్రీనివాస్ ముందుంటారన్నారు. సామాన్య కార్యకర్తలుగా ఉన్న తమను నాయకురాళ్లుగా తీర్చిదిద్దింది వారేనని అన్నారు. ఏది ఏమైనా అమ్మ వారి దయవల్ల జగన్ నిరంకుశ పాలన పోయి చంద్రబాబు సుపరిపాలన వచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. అమ్మ దయ, కరుణ, ఆశీసులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నగర టీడీపీ ఉపాధ్యక్షులు ఉప్పులూరి జానకీ రామయ్య, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు, 29వ డివిజన్ ఇన్‌ఛార్జ్ రుంకాని విజయ్, కంటిపూడి రాజేంద్రప్రసాద్,శనపతి సత్తిబాబు, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ కార్యదర్శి బంగారు నాగేశ్వరరావు,కిలపర్తి నాగభూషణం, కడియాల శ్రీనివాస్, అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబును కలిసిన ఆదిరెడ్డి



**మంగళగిరి,విశ్వం వాయిస్ న్యూస్:**
రాష్ట్రానికి కాబోయే ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ సెంట్రల్ కార్యాలయం మర్యాద పూర్వకంగా కలుసుకోవడం జరిగింది. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గం నుంచి ఆదిరెడ్డి శ్రీనివాస్ అధిక మెజారిటీతో ఘన విజయం సాధించారు.ఈ సందర్భంగా ఆదిరెడ్డి శ్రీనివాస్ నారా చంద్రబాబు నాయుడుని మర్యాద పూర్వకంగా కలిసి పలు




# చక్కని ఆరోగ్యానికి చల్లని పానీయాలు

ఓ వైపు ఎండలు.. మరో పక్క ఉమ్మదీత. ఇంకోవైపు వేసవి తాపానికి గొంతెండిపోతుండటం సహజం. ఈకాలంలో డీహైడ్రేషన్‌ను తగ్గించటానికి సహజ పానీయాలు ఎంతగానే ఉపయోగపడతాయి. అయితే ఈ పానీయాలను మనం ఇంట్లోనే తయారు చేసుకుంటే మంచిది. దీనివల్ల వేసవి తాపానికి ఉపశమనం కలగడంతోపాటుగా ఎలాంటి రుగ్మతలు దగ్గరకు రావు. అలాంటి ప్రకృతి పానీయాల గురించి తెలుసుకుని తాగితే వేసవిలో మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. అలాంటి కొన్ని ప్రకృతి సిద్ధమైన పానీయాల గురించి తెలుసుకుందాం.



**నిమ్మాపుదీనా జ్యూస్ :** సోడాలంటే చాలామందికి ఇష్టం. కానీ బయట దొరికే సోడాలన్నీ ఆరోగ్యానికి మంచివి కావు. అవి ఇష్టపడేవారు నిమ్మా పుదీనా జ్యూస్‌ను ఇంట్లోనే తయారు చేసుకుని తీసుకుంటే మంచిది. ఒక గ్లాస్ నిమ్మాపుదీనా జ్యూస్ తీసుకుంటే 76 కేలరీల శక్తి శరీరానికి అందుతుంది. వాటిలోని 40 గ్రా.సోడియం, 20.1 గ్రా. కార్బోహైడ్రేట్స్ శరీరానికి మేలు చేస్తాయి.

**ఆరెంజ్ స్పోర్ట్స్ డ్రింక్ :** ఎలక్ట్రోలైట్ అధికంగా ఉండే 100 శాతం సహజసిద్ధమైన జ్యూసులు డీ హైడ్రేషన్ నుంచి ఉపశమనాన్ని కల్గిస్తాయి. వాటిలో ముఖ్యమైనది ఆరెంజ్ స్పోర్ట్స్ డ్రింక్ ఒకటి. ఎండలో బాగా కష్టపడే వారికి, ఎక్కువగా అలసటకు గురయ్యే వారికి ఇది మంచి ఔషధంలా పనిచేస్తుంది. ఒక గ్లాసు ఆరెంజ్ స్పోర్ట్స్ డ్రింక్ తాగితే 61 కేలరీల శక్తి అందుతుంది. 162 మిల్లీ గ్రాముల సోడియం, 15.3 కార్బొహైడ్రేట్స్ మీ శరీరానికి అందుతాయి. ఇది జీరో కొలస్ట్రాల్ డ్రింక్.

**దానిమ్మ రసం :** ఇంట్లో రెండే రెండు నిముషాల్లో తయారుచేసుకోగల ఈ దానిమ్మ రసం ఆరోగ్యానికి ఎంతో మంచిది. ఒక గ్లాసు దానిమ్మ జ్యూస్‌తో 75 కేలరీల శక్తి శరీరానికి అందుతుంది. ఈ రసంలో 18.5 గ్రాముల కార్బొహైడ్రేట్స్, జీరో కొలెస్ట్రాలు ఉంటాయి.

**వాటర్ మెలన్ చిల్లర్ :** వేసవిలో ఎక్కువ మంది ఇష్టంగా తినేది పుచ్చకాయ. దీంతో, జ్యూస్‌ను చాలా సులభంగా ఇంట్లోనే తయారుచేసుకోవచ్చు. పుచ్చకాయ, దానిమ్మ, నిమ్మ కాంబినేషన్‌లో తయారుచేసిన 'వాటర్ మిలన్ చిల్లర్' జ్యూస్ నోటికి రుచిగా ఉంటుంది. శరీరానికి 87 కేలరీల శక్తిని అందజేస్తుంది. కొలెస్ట్రాలు ఉండవు. గ్లాసు వాటర్‌మిలన్ చిల్లర్‌తో 22.1 గ్రాముల కార్బొహైడ్రేడ్స్, 1.1 గ్రాముల ప్రొటీన్ శరీరానికి అందుతుంది.

**పుల్లటి వాటర్ :** వేసవి ఈ పానీయం శరీరానికి ఎంతో చల్లదనాన్ని ఇస్తుంది. ఒక గ్లాసు నీటిలో దోసకాయ ముక్క, కొన్ని పుదీనా ఆకులు, నారింజ ముక్కలను ఉంచితో ఈ నీటిని పుల్లటి రుచి వస్తుంది. విటమిన్ సి కూడా అందులో సమృద్ధిగా ఉంటుంది. ఈ ఆరోగ్యకరమైన పానీయంలో యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలుంటాయి. వేడి దద్దుర్ల నుంచి రక్షిస్తుంది.

**నిమ్మకాయ, పుదీనా పానీయం :** ఒక గ్లాసు నీటిలో కొన్ని పుదీనా ఆకులు, నిమ్మముక్కలు ఉంచి 15 నిముషాలు మరిగించాలి. అది చల్లారిన తర్వాత తేనె కలపాలి. ఇది వేసవి వేడి, నిర్జలీకరణం నుంచి మనల్ని రక్షించడానికి దోహదపడుతుంది.

**ఆరెంజ్ జ్యూస్ :** ఆరెంజ్ నుంచి జ్యూస్ తీసి దానికి చిటికెడు ఉప్పు కలపాలి. ఈ పానీయంలో విటమిన్ సి, ఎలక్ట్రోలైట్స్ సమృద్ధిగా ఉంటాయి. నిర్జలీకరణ నుంచి రక్షిస్తుంది. ఇది కూడా ఉత్తమమైన ఆరోగ్యకరమైన వేసవి పానీయాల్లో ఒకటిగా చెప్పొచ్చు.

**వెన్నతీసిన పాలు :** ఈ పానీయంలో ప్రొటీన్లు సమృద్ధిగా కేలరీలు తక్కువగా ఉంటాయి. వేడిని తగ్గించటానికి ఇవి దోహదపడతాయి. దాహార్తిని తీరుస్తుంది. ఆకలి పెరుగుతుంది.

**పెరుగు పానీయం :** ఒక కప్పు పెరుగులో కొంత నీరు, జీలకర్ర, అల్లం ముక్కలు, చిటికెడు ఉప్పు వేయాలి. ఈ పానీయం తయారుకావటానికి బాగా కలపాలి. దీనిలో మంచి బ్యాక్టీరియా (ప్రోబయోటిక్స్). ఆక్సీకరణ, ఎలక్ట్రోలైట్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇది నిర్జలీకరణం నుంచి కాపాడుతుంది.

**రోజ్ వాటర్ :** నీటిలో కొంచెం కుంకుమ పువ్వు, తాజా గులాబీ రేకులు వేసి కొంచెంసేపు మరగించాలి. రాత్రిపూట అలా ఉంచి మరుసటి రోజు ఉదయం తేనె కలపాలి. ఈ సీజన్‌లో ఉత్తమ వేసవి పానీయాల్లో ఇది కూడా ఒకటి.

**ఐస్‌తో బటర్‌మిల్క్ :** కొంత పెరుగును తీసుకుని దానికి ఉప్పు, కొద్దిగా తేనె, స్ట్రాబెర్రీ గుజ్జు, కొన్ని ఎండిన పుదీనా ఆకులు కలపాలి. చల్లగా కావాలనుకుంటే కొన్ని ఐస్ క్యూబ్స్ కూడా వేసుకోవచ్చు. ఈ పానీయాన్ని తీసుకుంటే మనల్ని తాజాగా ఉంచుతుంది. కర్బూజా, పుచ్చకాయ పానీయం : కర్బూజా, పుచ్చకాయ ముక్కలను జ్యూసర్‌లో వేసి జ్యూస్ తీయాలి. దీనికి అర స్పూన్ తేనె, చిటికెడు ఉప్పు కలపాలి. కొంచెం జీలకర్ర, తాజా పుదీనా ఆకులను కలపాలి. ఆ తర్వాత సేవిస్తే అధిక చెమటలను తగ్గిస్తుంది. శరీరం చల్లగా ఉంటుంది.

## వీటిని తింటే సంతోషం మీ సొంతం



నేటి కాలంలో ఐటి రంగంలో పనిచేసే ఉద్యోగులే కాదు.. మిగతా ఇతర రంగాల్లో పనిచేసే ఉద్యోగులు కూడా విపరీతమైన పని ఒత్తిడితో నలిగిపోతున్నారు. పని ఒత్తిడి వల్ల సరైన సమయానికి కూడా తినలేకపోవడం వల్ల వారికి ఎన్నో ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. మరి ఒత్తిడికి చెక్ పెట్టాలంటే ఏం చేయాలి? రోజూ వ్యాయామాలు చేసినా ఒత్తిడి తగ్గకపోతే.. మీ ఆహారంలో వీటిని భాగం చేసుకుంటే సంతోషం మీ సొంతం అని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మరి అవేంటో తెలుసుకుందామా..!

**సాల్మన్ ఫిష్ :** సాల్మన్, ట్యూనా వంటి ఫిష్‌లలో ఒమేగా %-% 3 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి మానసిక స్థితిని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించి, సంతోషాన్ని పెంచుతాయి.

**బచ్చలికూర :** బచ్చలికూరలో మెగ్నీషియం ఎక్కువగా ఉంటుంది. ఇది ఒత్తిడిని తగ్గిస్తుంది. ఉల్లాసంగా ఉంచడంలో సహాయపడుతుంది.

**పెరుగు :** పులియబెట్టిన ఆహారాలు తినడంతో ఆరోగ్యంతోపాటు మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇడ్లీ, దోస, పెరుగు తినడంతో ఒత్తిడి తగ్గుతుంది. ఆనందం పెరుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

**ద్రాక్ష :** నీటిశాతం ఎక్కువగా ఉండే ద్రాక్ష పండ్లు ఆరోగ్యానికెంతో మేలు చేస్తాయి. ద్రాక్ష పండ్లను తినడం వల్ల మీరు ఒత్తిడికి గురికాకుండా ఉంటారు.

**అవకాడో :** అవకాడోలో విటమిన్ బి6, ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి సంతోషకరమైన హార్మోన్ల ఉత్పత్తికి ఎంతగానో సహాయపడతాయి.



## మెట్లు ఎక్కి దిగితే.. ఆరోగ్య ప్రయోజనాలెన్నో..!

ప్రతిరోజూ వాకింగ్, రన్నింగ్ వంటి వ్యాయామాలు చేస్తూనే ఉంటారు. అయితే సీజన్ మారినప్పుడు వ్యాయామాలు చేసేందుకు వాతావరణం అనుకూలించదు. అలాంటప్పుడు మెట్లు ఎక్కడం, దిగడం వంటి తేలికపాటి వ్యాయామాలు చేస్తే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని వైద్యులు సూచిస్తున్నారు. మెట్లు ఎక్కడం, దిగడం వంటి వ్యాయామాల వల్ల శారీరక శ్రమ తక్కువగా ఉంటుంది. కానీ ఈ వ్యాయామాలు శారీరక బలంతోపాటు శక్తినిస్తాయి అని వైద్యులు చెబుతున్నారు. మెట్లపై చేతులు పెట్టి పైకి కిందకి లేస్తూ చేసే వ్యాయామాలు ఆరోగ్యాన్నిస్తాయి. రోజూ మెట్లు ఎక్కుతూ దిగుతూనే ఉంటాం. కానీ ఈ వ్యాయామం పట్ల ప్రత్యేక దృష్టి పెట్టం. కానీ దీనివల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుందని వైద్యులు అంటున్నారు.

## వేసవి తాపాన్ని తగ్గించే చియా సీడ్స్



నలుపు, తెలుపు రంగుల్లో మార్కెట్లో లభించే చియా సీడ్స్ వల్ల అధిక బరువు తగ్గే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. అధిక బరువుతో బాధపడేవారు చియా సీడ్స్‌ని ఆహారంలో భాగం చేసుకుంటే బరువు తగ్గుతారని పలు పరిశోధనలు వెల్లడించాయి. చియా సీడ్స్‌ని నేరుగా తీసుకోకూడదు. వాటిని నీటిలో నానబెట్టాలి. అలా నానబెట్టిన వాటిని పెరుగులోనూ, సలాడ్స్‌లోనూ వేసుకుని తీసుకోవచ్చు. నానబెట్టిన వాటిని ఒక గ్లాసు నీటిలో వేసుకుని అందులో కొద్దిగా నిమ్మరసం, ఉప్పు లేదా పంచదార, గ్యాస్ వాటర్‌ని పోసుకుని తీసుకోవచ్చు. చియా సీడ్స్ వల్ల బరువు మాత్రమే కాదు. వేసవి తాపం నుంచి కూడా ఉపశమనం పొందచ్చు. చియా సీడ్స్‌లో ప్రొటీన్లు, ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. వీటిల్లో ఫైబర్ ఎక్కువగా ఉండడం వల్ల ఇవి జీర్ణక్రియకు ఎంతో దోహదపడతాయి.

## లాభాల మ్యూచువల్ ఫండ్స్


మ్యూచువల్ ఫండ్స్ లాభాలను ఆర్జించడానికి ఒక గొప్ప మార్గంగా మారిపోయింది. అయితే ఏ ఫండ్‌లో పెట్టుబడి పెట్టాలో ఎంచుకోవడంలో అసలు కిటుకు ఉంటుంది. అప్పుడే మీరు మీ పెట్టుబడికి మంచి రాబడిని పొందవచ్చు. గత 10 సంవత్సరాలలో బాగా పనిచేసిన, సుమారు 19.65% వార్షిక వృద్ధి రేటును అందించిన అద్భుతమైన ఫండ్ వివరాలను తెలుసుకుందాం. పరాగ్ పారిఖ్ ఫ్లెక్సీ క్యాప్ ఫండ్ అనేది విదేశీ స్టాక్‌లలో పెట్టుబడి పెట్టాలని చూస్తున్న భారతీయ పెట్టుబడిదారులకు అత్యుత్తమ మ్యూచువల్ ఫండ్ స్కీమ్స్ లో ఒకటి. ఈ ఫండ్ 2013లో ప్రారంభించబడింది. ఈ ఫండ్ కింద మొత్తం నిర్వహణలో ఉన్న ఆస్తి విలువ రూ.63,933.76 కోట్లు. ఇది 2013 నుండి 19.65% సమ్మేళనం వార్షిక వృద్ధి రేటు అందించింది. ఇది నిఫ్టీ 500, నిఫ్టీ




50 వంటి సంప్రదాయ ఎంపికలను అధిగమించింది. పిపిఎఎఫ్‌సీఎఫ్ ఫండ్‌లో నెలవారీ ఎస్ఐపీ పెట్టుబడి ఫండ్ ప్రారంభం నుంచి 19.88% రాబడిని ఇన్వెస్టర్లు పొందారు. పిపిఎఎఫ్‌సీఎఫ్ ఫండ్ 24 ఎ ే ం, 2 0 1 3 న ప్రారంభించబడింది. 10 సంవత్సరాల తర్వాత ఏప్రిల్ 30, 2024 నాటికి రూ.10,000 ఎస్ఐపీ పెట్టుబడిదారులు ఇందులో కొనసాగించిన వారు ఇప్పుడు రూ.34.19 లక్షలు అందుకున్నారు. ఈ ఫండ్‌లో ఎస్ఐపీ పెట్టుబడి కోసం కనీస మొత్తం రూ.1,000గా ఉంది. ఏప్రిల్ 30, 2024 నాటికి పరాగ్ పారిఖ్ ఫ్లెక్సీ క్యాప్ ఫండ్ 1-సంవత్సరపు రాబడిని 36.06%గా ఉంది. మే 24, 2013 నుంచి పిపిఎఫ్‌సీఎఫ్ పథకం 19.65% కాంపౌండ్ వార్షిక వృద్ధి రేటు ని అందించింది. ఇంతకుముందు 5 విదేశీ కంపెనీల్లో హోల్డింగ్‌లను కలిగి ఉన్న పరాగ్ పారిఖ్ ఫ్లెక్సీ క్యాప్ ఫండ్ స్కీమ్ ఇప్పుడు 4 విదేశీ హోల్డింగ్‌లను మాత్రమే కలిగి ఉంది. నిర్వహణలో ఉన్న మొత్తం ఆస్తులలో 14.13% విదేశీ స్టాక్‌లతో రూపొందించబడింది. ఏప్రిల్ 2024 నాటికి ఫండ్ అమెజాన్ లో 3.11%, మైక్రోసాఫ్ట్ కార్పొరేషన్ లో 3.72%, ఆల్ఫాబెట్ లో3.98%, మెటా ప్లాట్‌ఫారమ్‌లో 3.32% విదేశీ హోల్డింగ్‌లను కలిగి ఉంది.

## ఐటీ నడ్డి విరవనున్నఫెడ్ నిర్ణయం?




అమెరికా కేంద్ర బ్యాంకు అయిన ఫెడరల్ రిజర్వ్ కీలక నిర్ణయం తీసుకుంది . అమెరికాకు జలుబు చేస్తే ప్రపంచం తుమ్ముతుంది అనేది ఓ మాట. ఆర్థిక, రాజకీయ రంగాల్లో ఇది నిజమేనని ఎన్నోసార్లు తేలింది. ఈ సాంకేతిక కాలంలో మరింతగా రుజువవుతోంది. అమెరికా అంటేనే అగ్ర రాజ్యం. ఆర్థికంగా మహా శక్తి. ఏక ధ్రువ ప్రపంచంలో తిరుగులేని శక్తి. అలాంటి అమెరికా టెక్నాలజీ వచ్చాక మరింతగా బలపడింది. ఎవరికీ అందనంత ఎత్తుకు ఎదిగింది. అందుకే ప్రపంచం నలుమూలల నుంచి ఉద్యోగ అవకాశాలు, మెరుగైన జీవనం కోసం అమెరికా బాట పడుతుంటారు. ఈ నేపథ్యంలోనే అక్కడి ప్రభుత్వాలు, బ్యాంకులు తీసుకునే నిర్ణయాలు మిగతా ప్రపంచంపై తీవ్రంగా ప్రభావం చూపుతాయి. తాజాగా అమెరికా కేంద్ర బ్యాంకు అయిన ఫెడరల్ రిజర్వ్ (ఫెడ్) కీలక నిర్ణయం తీసుకుంది. బుధవాం 25 బేసిస్ పాయింట్లు పెంచి ఆశ్చర్యపర్చింది. దీంతో ఫెడ్ రేటు 5.50 శాతం వద్ద అత్యధిక స్థాయిని నమోదు చేసింది. ఫెడ్ తాజా వడ్డీ రేటు 22 ఏళ్లలో ఎన్నడూ చూడని గరిష్ఠ స్థాయి ఇది. అంతేకాదు ద్రవ్యోల్బణంపై యుద్ధం సాగుతుందని, ముమ్ముందు మరింత పెరిగే అవకాశం ఉందని కూడా ఫెడ్ చైర్మన్ జెరోమ్ పావెల్ సంకేతాలిచ్చారు. ఫెడ్ రేట్ల పెంపు ప్రపంచవ్యాప్తంగా అలజడి రేపింది. ఇది చాలా విభాగాలకు ప్రతికూలమని, ఆర్థిక వృద్ధి తగ్గుతుందనేది నిపుణుల అంచనా. మిస్ కాకుండా చదవండి అయితే, దీనివెనుక మరో కథనమూ ఉంది. అమెరికా ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి జారిపోతోందనే ఆందోళన కలుగుతోంది. వరుస వడ్డీ రేట్ల పెంపు అమెరికా ఆర్థిక వ్యవస్థను మాంద్యంలోకి నెట్టవచ్చు. అదే జరిగి ఆర్థిక మందగమనం నెలకొంటుంది. అనేక భారతీయ ఐటీ సంస్థలకు దెబ్బే. మింట్ నివేదిక ప్రకారం, అమెరికా, యూరప్‌లో స్థూల ఆర్థిక ప్రతికూలతల కారణంగా ఐటీ దిగ్గజాల ఫలితాలు బాగా దెబ్బ తిన్నాయి. 'బిగ్ ఫోర్' టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో హెచ్‌సిఎల్ టెక్ కంపెనీల రెవెన్యూ గైడెన్స్‌లో భారీ కోత విధించు కోవడం గమనార్హం. యుఎస్ మాంద్యం సుదీర్ఘ దశలోకి జారిపోతే, అది అసంభవంగా కనిపిస్తోంటే, ఇండియన్ ఐటీ కంపెనీలకు కష్టాలు మరింత తీవ్రమవుతాయని అని నిపుణులు భావిస్తున్నారు. ఫెడ్ అనూహ్య నిర్ణయాల వెనుక కీలక కారణాలు కనిపిస్తున్నాయి. ద్రవ్యోల్బణాన్ని తగ్గించేందుకే ఇలా చేస్తున్నదంటూ విమర్శలు వస్తున్నయి. కాగా, తాజా పరిణామాలతో భారతీయ ఐటీ సంస్థలు మరింత నష్టపోతాయా? అంటే చాలా పరిమిత ప్రభావమనే వాదన వస్తోంది. యూఎస్ ఫెడ్ రేట్ల పెంపునకు ముందే, భారతీయ దిగ్గజ ఐటీ కంపెనీలు ఎగుమతి ఆదాయాలను డాలర్ రూపంలో పూర్ సింగిల్ డిజిట్‌లో పెంచుకోవడమే దీనికి కారణంగా చెబుతున్నారు. భారత ఐటీ ఎగుమతుల, హైబేస్ హై గ్రోత్‌కు కొనసాగించడం అనేది నిర్మాణాత్మక సమస్య. ఐటీ ఎగుమతులు రేట్ల పెంపుదలకు ముందు సంవత్సరాలతో పోలిస్తే 0-0.25 శాతం శ్రేణి నుంచి దాదాపు 5 శాతానికి పెరిగే కాలంలో పెద్దగా తగ్గలేదు. కాబట్టి తదుపరి పెంపుదల ఏదైనా ఐటీపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉండదని చెబుతున్నరు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ లో నిర్మాణాత్మక విజయం సాధిస్తే, సమీప భవిష్యత్తులో వృద్ధి అవకాశాలు మారే అవకాశం ఉంది.

## ఆర్‌బిఐ ఎంపిసి భేటీ ప్రారంభం

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్షా బుధవారం ప్రారంభమైంది. మూడు రోజుల పాటు సాగనున్న మానిటరీ




పాలసీ కమిటీ (ఎంపిసి) సమావేశాలు జూన్7న ముగియనున్నాయి. దేశంలో ఇప్పటికీ ద్రవ్యోల్బణం కట్టడిలో లేనందున మరోమారు కీలక వడ్డీ రేట్లను తగ్గించకపోవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆరుగురు సభ్యులతో కూడిన ఈ భేటీలో రెపోరేటును 6.5 శాతం వద్దే కొనసాగించే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు.

## మార్కెట్లకు ఉపశమనం




సార్వత్రిక ఎన్నికల్లో ఎన్‌డిఎకు 300 సీట్లు కూడా రాకపోవడంతో భారీ నష్టాలను మూటగట్టుకున్న దేశీయ స్టాక్ మార్కెట్లకు బుధవారం ఉపశమనం లభించింది. సూచీలు భారీగా పతనం కావడంతో ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపారు. దీంతో బిఎస్ఇ సెన్సెక్స్ చివరికి 2,303 పాయింట్ల లాభంతో 74,382 వద్ద ముగిసింది. నిఫ్టీ 778 పాయింట్ల లాభంతో 22,663కు చేరింది. సెన్సెక్స్ ఇంట్రాడేలో 74,535 గరిష్ఠాన్ని తాకింది. సెన్సెక్స్‌లో అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి.



# బీచ్‌లో అందాల సందడి

ప్రస్తుతం కూడా ఈ అమ్మడి చేతిలో అయిదు ఆరు సినిమాలు ఉన్నాయి. కందా నాల్ ముదల్ అనే తమిళ సినిమాతో 2005 లో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ ఆండ్రియా జర్మియా. ఈ అమ్మడు తమిళంతో పాటు తెలుగు మరియు మలయాళ సినిమా ఇండస్ట్రీ లో అనేక సినిమాలు చేయడం ద్వారా సౌత్ ఇండియాలో మోస్ట్ పాపులర్ హీరోయిన్స్ జాబితాలో నిలిచింది. ప్రస్తుతం కూడా ఈ అమ్మడి చేతిలో అయిదు ఆరు సినిమాలు ఉన్నాయి. మరి కొన్ని చర్చల దశలో ఉన్నాయి. టాలీవుడ్ తో పోల్చితే ఈ అమ్మడికి ఇతర భాషల్లో ఎక్కువ ఆఫర్లు వచ్చాయి. చేసిన ప్రతి పాత్రకు న్యాయం చేసే విధంగా అందాల ఆరబోత చేసే ఈ అమ్మడు సోషల్ మీడియాలో సందడి చేస్తుంది. తాజాగా బీచ్ లోని ఒక చెట్టు కింద సేద తీరుతూ అందాల ఆరబోత చేసిన జర్మియా ఫోటోలు వైరల్ అవుతున్నాయి. నడుము అందాలను చూపిస్తూ క్లీ వేజ్ షో చేయడంతో పాటు పొట్టి నిక్కర్ ధరించి థైస్ అందాలను చూపిస్తున్న ఈ అమ్మడి అందం కు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. కాస్త బొద్దుగా ఉండే ఈ అమ్మడి అందం ఏ ఔట్ ఫిట్ లో అయినా భలే ఉంటుంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ముందు ముందు టాలీవుడ్ లో ఈ అమ్మడు బిజీ అవ్వాలని తెలుగు నెటిజన్స్ కోరుకుంటున్నారు. ప్రస్తుతం ఈ అమ్మడు చేస్తున్న సినిమాలు అన్ని కూడా తమిళ సినిమాలే.

సినీ వాయిస్ CINEMA



# కాజల్ సర్ ప్రైజ్!

పెళ్లైన తర్వాత తనలో వచ్చిన మార్పులు...పిల్లలు కలిగిన తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు అన్నింటిని పరిగణ లోకి తీసుకుని కొత్త సినిమా లకు కమిట్ అవుతు న్నట్లు తెలిపింది. చందమామ కాజల్ అగర్వాల్ సెకెండ్ ఇన్నింగ్స్ లోనూ దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. సీనియర్ హీరోలకు పర్ఫెక్ట్ ఛాయిస్ గా అవకాశాలు అందుకుంటుంది. అలాగే లేడీ ఓరియేంటెడ్ చిత్రాలతో బాక్సాఫీస్ వద్ద సోలో గానూ సత్తా చాటేలా ముందుకు కదులుతుంది. కానీ వృత్తిపరంగా తాను తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలు తీసుకుంటుంది. పెళ్లైన తర్వాత తనలో వచ్చిన మార్పులు...పిల్లలు కలిగిన తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు అన్నింటిని పరిగణ లోకి తీసుకుని కొత్త సినిమాలకు కమిట్ అవుతున్నట్లు తెలిపింది. ఈ క్రమంలో కంఫర్ట్ జోన్ లోనే సినిమాలు చేస్తాను తప్ప..సాహసాలు మాత్రం చేయలేని కరాఖండీగా చెప్పేసింది. నటిగా కంటే ఓ బిడ్డకు తల్లిగా ఉండటం ముఖ్యమని...బేబి పుట్టిన తర్వాత తనలో వచ్చిన మార్పుగా చెప్పు కొచ్చింది. సాహసాలు చేసి ఇప్పుడు కొత్తగా సాధించేది ఏమి ఉంటుందన్నట్లు మాట్లాడింది. ప్రస్తుతం కాజల్ సత్యాభామ అనే లేడీ ఓరియేంటెడ్ సినిమా చేస్తోన్న సంగతి తెలిసిందే. కాజల్ కెరీర్ లో ఇదే తొలి ఉమెన్ సెంట్రిక్ చిత్రం. ఈ సినిమా హిట్ అయితే లేడీ భామగా బాక్సాఫీస్ వద్ద సోలో గా సత్తా చాటే నాయిక అవుతుంది. ఈ క్రమంలో సన్నివేశాల కోసం రిస్క్ లు సైతం తీసుకుంటుందని అంతా భావించారు. కానీ కాజల్ మాటల్ని బట్టి సినిమా కోసం అంతగా రిస్క్ చేయలేదని అంతా భావించారు. కానీ ఆ చిత్ర నిర్మాత మాత్రం యాక్షన్ సన్నివేశాల్లో ఎలాంటి డూప్ లేకుండా నటించినట్లు చెప్పారు. సన్నివేశాల్లో సహజత్వం కోల్పోకుండా ఉండాలంటే డూప్స్ ఉండకూదని కాజల్ ధైర్యంగా ముందుకొచ్చి ఆ సన్నివేశాలు చేసినట్లు చెబుతున్నారు. ఈ యాక్షన్ సన్నివేశాల్ని కాజల్ కి ఇబ్బంది లేకుండా డూప్ తోనే షూట్ చేయాలను కున్నారుట. కానీ కాజల్ ఎలాంటి డూప్ లేకుండా చేసి సర్ ప్రైజ్ చేసిందని, ఎంతో ధైర్యంగా ఆ సన్నివేశాలు చేసిందని నిర్మాత ప్రశంసిం చారు.



# ఆమెతో నాకు ఏ సమస్య రాలేదు..!

వంద కోట్లకు పైగా వసూళ్లు చేసిన అరణ్మనై సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో తమన్నా మీడియా ముందుకు వచ్చింది. మిల్కీ బ్యూటీ తమన్నా మరో బ్లాక్ బస్టర్ విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. తమిళ సూపర్ హిట్ ఫ్రాంచైజీ అయిన అరణ్మనై 4 లో రాశి ఖన్నా తో కలిసి తమన్నా స్క్రీన్ షేర్ చేసుకుంది. వంద కోట్లకు పైగా వసూళ్లు చేసిన అరణ్మనై సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో తమన్నా మీడియా ముందుకు వచ్చింది. రాశిఖన్నాతో కలిసి వర్క్ చేయడం పై మిల్కీ బ్యూటీ స్పందించింది. సాధారణంగా ఒకే సినిమాలో ఇద్దరు హీరోయిన్స్ నటించడం వల్ల ఏదో ఒక విషయంలో సమస్యలు వస్తాయి. కానీ నాకు మాత్రం రాశి ఖన్నా తో ఎలాంటి సమస్య రాలేదు అంటూ తాజా ఇంటర్వ్యూలో మిల్కీ బ్యూటీ తమన్నా చెప్పుకొచ్చింది. ఇంకా తమన్నా మాట్లాడుతూ... ఒక సినిమాలో ఇద్దరు హీరోయిన్స్ ఉన్నారంటే ఖచ్చితంగా ప్రేక్షకులు వారి ఇద్దరి నటనను పోల్చుతూ చూస్తారు. అలా పోలిక ఉంటుందనే ఉద్దేశ్యంతో ముందు నుంచి ఇద్దరం కూడా చాలా కష్టపడి వర్క్ చేశాం. ఒకరికొకరం చర్చించుకుంటూ నటించాం. ఇద్దరిలో కూడా బాగా నటించాలనే తపన పెరిగింది. అరణ్మనై లో నేను మరియు రాశి కలిసి ఒక పాటలో కనిపించాం. ఆ పాటలోని డాన్స్ స్టెప్స్ ను పోటా పోటీగా వేసేందుకు ప్రయత్నించాం. అందుకే ఇద్దరి కాంబో కు మంచి మార్కులు పడ్డాయి. అంతే కాకుండా మా సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ఇప్పటి వరకు వచ్చిన అరణ్మనై నాలుగు పార్ట్ లు కూడా మంచి విజయలను సొంతం చేసుకున్న నేపథ్యంలో ఈ ఫ్రాంచైజీ లో అయిదవ భాగం త్వరలోనే మొదలు పెట్టే ఉద్దేశ్యంతో మేకర్స్ ఉన్నట్లుగా తమిళ మీడియా వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. తెలుగు లో అరణ్మనై ను 'బాక్' గా విడుదల చేశారు. టాలీవుడ్ కి చెందిన ఈ ఇద్దరు ముద్దుగుమ్మల కారణంగా బాక్ కి మంచి పబ్లిసిటీ దక్కింది.

క్రీడా వాయిస్

# సెమీస్‌కు రూడ్, అల్కరాజ్

## గాయంతో క్వార్టర్స్‌నుంచి వైదొలిగిన జకోవిచ్



ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో టాప్‌సీడ్ నొవాక్ జకోవిచ్‌కు మరోసారి నిరాశ తప్పలేదు. క్వార్టర్స్‌కు చేరిన ఊపులో ఉన్న జకోవిచ్.. గాయం కారణంగా మ్యాచ్ ఆడకుండానే ఓటమిని అంగీకరించారు. 7వ సీడ్ రూఢ్(డెన్మార్క్)తో బుధవారం తలపడాల్సిన నొవాక్ జకోవిచ్.. నిష్క్రమణతో రూఢ్ సెమీస్‌కు చేరాడు. ఇక 3వ సీడ్ అల్కరాజ్(స్పెయిన్) వరుససెట్లలో 8వ సీడ్ సిట్సిపాస్‌ను చిత్తుచేసి సెమీస్‌కు చేరాడు. అల్కరాజ్ 6-3, 7-6(7-3), 6-4తో సిట్సిపాస్‌ను ఓడించాడు.

రైబకినా ఔట్ : మహిళల సింగిల్స్‌లో టైటిల్ రేసులో నిలిచిన 4వ సీడ్, కజకిస్తాన్‌కు చెందిన రైబకినా పోరాటం ముగిసింది. బుధవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్లో రైబకినా 2-6, 6-4, 4-6తో 12వ సీడ్ ఇటలీకి చెందిన పోలిని చేతిలో అనూహ్యంగా ఓటమిపాలైంది. తొలి సెట్‌ను చేజార్చుకున్న రైబకినా.. రెండో సెట్‌ను చేజిక్కించుకుంది. నిర్ణయాత్మక మూడో సెట్‌లో ఒక బ్రేక్ పాయింట్‌ను ప్రత్యర్థికి సమర్పించుకొని మ్యాచ్‌ను చేజార్చుకుంది.

**సెమీస్‌కు బొప్పన్న-ఎబ్డెన్ :** పురుషుల డబుల్స్ సెమీఫైనల్లోకి రోహన్ బొప్పన్న-మాథ్యూ ఎబ్డెన్ జంట ప్రవేశించింది. బుధవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్లో ఇండో-ఆస్ట్రేలియా ద్వయం 7-6(7-3), 5-7, 6-1తో 10వ సీడ్ బెల్జియంకు చెందిన గిల్లే-విలేజిన్‌లను చిత్తుచేశారు. ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోటీలో బొప్పన్న జంట మూడో సెట్‌ను టై బ్రేక్‌లో చేజిక్కించుకొని మరో గ్రాండ్‌స్లామ్ టైటిల్‌కు రెండడుగుల దూరంలో నిలిచారు.

# టి-20 రికార్డుల్లో మరో 'సూపరో'హిట్'



టి-20 రికార్డుల్లో మరో సూపరో'హిట్'.. ఎవరికీ సాధ్యం కానివే.. ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ, టీమిండియా కెప్టెన్సీలు రోహిత్ శర్మ, ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా మధ్య మ్యూజికల్ చైర్ ను తలపించింది. టీమిండియా టి20 ప్రపంచ కప్ వేట ఘనంగా మొదలైంది.. తొలి (2007) ప్రపంచ కప్ తర్వాత మళ్లీ విజేతగా నిలవని పేలవ రికార్డు వెంటాడుతుండగా.. ఈసారి ఎలాగైనా కప్ కొట్టాలనే లక్ష్యంతో కనిపిస్తోంది. అందులోనూ దిగ్గజాలు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లిలకు ఇదే చివరి టి20 ప్రపంచకప్. ఇప్పటికే టి20లకు 'వీరిద్దరూ అనవసరం' అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. గత ఏడాది ఓ దశలో పక్కనపెట్టారు కూడా. అయితే, ఎందుకనో మరోసారి జట్టులోకి తీసుకున్నారు సెలక్టర్లు. తిరుగులేని ఆటగాళ్లు కావడంతో రోహిత్, కోహ్లిల గురించి ఎంత తక్కువ విమర్శలు చేస్తే అంత మంచిది. మిస్టర్ కెప్టెన్ ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ, టీమిండియా కెప్టెన్సీలు రోహిత్ శర్మ, ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా మధ్య మ్యూజికల్ చైర్ ను తలపించింది. గత ఏడాది టి20ల నుంచి దాదాపు తప్పించినంత పనిచేసిన రోహిత్ శర్మను మళ్లీ రెడ్ కార్పెట్ వేసి ఆహ్వానించడమే కాక, కెప్టెన్సీ కూడా ఇచ్చారు. రోహిత్ నుంచి ముంబై ఇండియన్స్ కెప్టెన్సీ లాక్కున్న హార్దిక్ పాండ్యాను సారథిగా తప్పించారు. ప్రపంచ కప్ లో రోహిత్ కు కెప్టెన్సీ ఇచ్చి, హార్దిక్ ను వైస్ కెప్టెన్ చేశారు. ఈ రెండు రికార్డులు.. బుధవారం ఐర్లాండ్ తో టి20 ప్రపంచ కప్ తొలి మ్యాచ్ ఆడిన టీమిండియా ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్ లో ప్రత్యర్థిని 96 పరుగులకే కట్టడి చేసింది. అనంతరం రెండే వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఈ క్రమంలో కెప్టెన్ రోహిత్ శర్మ 52 పరుగులు చేసి రిటైర్డ్ ఔట్ గా తప్పుకొన్నాడు. అనంతరం రిషభ్ పంత్ (36 నాటౌట్) లక్ష్యాన్ని పూర్తి చేశాడు. కాగా, ఇది టి20ల్లో కెప్టెన్ గా రోహిత్ కు 42వ విజయం. మరే భారత కెప్టెన్ కూడా ఇన్ని మ్యాచ్ ల్లో టీమిండియాను గెలిపించలేదు. ఇప్పటివరకు ఈ ఘనత ధోని (41) పేరిట ఉంది. ఓపెనింగ్, తుది జట్టులో ఆశ్చర్యం 300 అంతర్జాతీయ విజయాలు టి20 కెప్టెన్ గా అరుదైన రికార్డు మూటగట్టుకున్న రోహిత్.. 300 అంతర్జాతీయ విజయాల్లో భాగమైన ఆటగాడిగానూ నిలిచాడు. దిగ్గజ బ్యాటర్లు సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లిలకు మాత్రమే ఈ ఘనత సాధ్యమైంది. 4000 పరుగులు దాటేశాడు ఐర్లాండ్ తో మ్యాచ్ ద్వారా 152 అంతర్జాతీయ టి20 మ్యాచ్ లాడిన రోహిత్.. 4 వేల పరుగుల మైలురాయినీ చేరుకున్నాడు. 144 ఇన్నింగ్స్ లో అతడీ ఘనత సాధించాడు. టి20ల్లో రికార్డు స్థాయిలో 5 సెంచరీలు, 30 హాఫ్ సెంచరీలు చేశాడు రోహిత్. ఈ ప్రపంచ కప్ లో అతడు మరో సెంచరీ కొడతాడేమో..? అది కూడా ఆదివారం పాకిస్థాన్ తో జరిగే మ్యాచ్ లోనే సాధిస్తాడేమో?

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్ CINEMA
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్



# బోణి కొట్టిన ఆసీస్.. ఒమన్ పై భారీ విజయం

2024 టీ20 ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియా తన మొదటి మ్యాచ్ ను గెలిచింది. గురువారం ఒమన్‌తో బార్బడోస్ లో జరిగిన గ్రూప్-బి మ్యాచ్‌లో ఆసీస్ 39 పరుగుల తేడాతో విజయం సాధించింది. మార్కస్ స్టోయినిస్ (67 నాటౌట్‌బీ 36 బంతుల్లో) అలాగే బౌలింగ్ లో (3-0-19-3) విధ్వంసక నాక్ తో మ్యాచ్ స్వరూపాన్ని మార్చివేసింది. దాంతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు పొందాడు. తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 164 పరుగులు చేసింది. డేవిడ్ వార్నర్ (56బీ 51 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్), స్టోయినిస్ అర్ధశతకం సాధించారు. మెహ్రాన్ ఖాన్ రెండు వికెట్లు తీశాడు. అయితే ఆసీస్ మొదట చాలా నెమ్మదిగా స్కోర్ ను సాధించారు. 12 ఓవర్లలో 63/3 మాత్రమే చేసింది. ఆ తర్వాత స్టోయినిస్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. బౌండరీలు, సిక్సర్లతో రెచ్చిపోయాడు. మెహ్రాన్ ఖాన్ వేసిన 15వ ఓవర్లో నాలుగు సిక్సర్లతో 26 పరుగులు చేశాడు. అతను తన అర్ధ సెంచరీ 27 బంతులతో చేశాడు. మరోవైపు వార్నర్ జాగ్రత్తగా ఆడుతూ అతనికి మద్దతుగా నిలిచాడు. అతను తన అర్ధ సెంచరీని 46 బాల్స్ లో చేశాడు. స్టోయినిస్ వార్నర్ నాలుగో వికెట్‌కు 102 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. వీరిద్దరి కారణంగానే ఆసీస్ చివరి 8 ఓవర్లలో 101 పరుగులు చేసింది. అనంతరం ఒమన్ 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లు కోల్పోయి 129 పరుగులు మాత్రమే చేసింది. అయాన్ ఖాన్ (36బీ 30 బాల్స్) టాప్ స్కోరర్. స్టోయినిస్‌కు మూడు వికెట్లు దక్కాయి. స్టార్క్, ఎల్లిస్, జంపా చెరో రెండు వికెట్లు తీశారు. ఒమాన్ ఆరంభం నుంచే ఒకదాని తర్వాత ఒకటి వికెట్లు కోల్పోయింది. ఒక దశలో 57 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయింది. ఆ సమయంలో మెహ్రాన్ ఖాన్ (27బీ 16 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్సర్లు) కొట్టడంతో ఓటమిని కాస్త తగ్గించాడు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com